# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

ఆదివారం 14 ఏప్రిల్ 2024 | పేజీలు : 13


## మేడ్చల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఖాళీ.!

- వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఏప్రిల్,13) : మేడ్చల్ నియోజకవర్గంలోని వివిధ కార్పోరేషన్లు, మండలాల నుండి భారీ ఎత్తున్న బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు టీ.పీ.సీ.సీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ

మిగతా 2లో

### కాసానిని గెలిపించి...

## బీసీల ఐక్యత చాటాలి

- చేవెళ్ల ప్రజా ఆశీర్వాద సభలో మాజీ సీఎం కేసీఆర్ విజ్ఞప్తి
- కాంగ్రెస్ ఎన్నికల హామీలు ఏమయ్యాయని ప్రశ్న
- రంజిత్‌రెడ్డికి ఏం తక్కువ చేశానని పార్టీ మారాడో అడగాలి
- కుదిరితే మోడీ... లేదంటే ఈడీతో దాడి బీజేపీ రాజకీయాలు
- 150 ఉత్తరాలు రాసినా కేంద్రం ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేదు
- ఇప్పుడు ఏం మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతారని విమర్శ
- మోటర్లకు మీటర్లు పెట్టాలని ఎంత ఒత్తిడి చేసిన నేను వినలేదు
- బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తేనే... మన మనుగడ



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 13) : అబద్దపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను ఉరుకులు పెట్టిస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. ఎన్నో ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కనీసం ఒక్కటంటే ఒక్క హామీను అమలు చేయకుండా ఎస్సీ, బీసీలతో పాటు రైతులను పూర్తిగా నట్టేట ముంచిందని కేసీఆర్ విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల తరహాలో ఇక్కడ కూడా మోసపోతే గోసపడుతామని కేసీఆర్ చెప్పారు. చేవెళ్లలో శనివారం నాడు జరిగిన ప్రజా ఆశీర్వాద సభ ద్వారా పార్లమెంట్ ఎన్నికల శంఖారావాన్ని పూరించిన మాజీ సీఎం కేసీఆర్ చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా ఓ బీసీ బిడ్డ అయిన కాసాని జ్ఞానేశ్వర్‌ను పంపిస్తున్నానని, కాసానిని గెలిపించి బీసీల ఐక్యత చాటాలని ఆయన చేవెళ్ల ఓటర్లను విజప్తి చేశారు. ఓ పక్కా కాసానిని గెలిపించుకునే బాధ్యత అందరి భుజాలపై వేసుకోవడంతో పాటు మరోపక్కా ధాన్యం కల్లాల వద్ద ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా ఈ ప్రభుత్వాన్ని ఉరుకులు పరుగులు పెట్టించాలని

మిగతా 2లో



### చేవెళ్ళలో కాంగ్రెస్‌కు...

## భారీ మెజార్టీ ఖాయం

- ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ధీమా
- 30 రోజులు నాకోసం కష్టపడితే... ఐదేండ్లు మీ కోసం కష్టపడతా
- చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి డా.గడ్డం రంజిత్ రెడ్డి



పెద్దేముల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 13) : చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి రంజిత్ రెడ్డిని రాష్ట్రంలోనే భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారులు, చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ వేం నరేందర్ రెడ్డి విశ్వాసం తెలిపారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త రంజిత్ రెడ్డి గెలుపుకోసం పని చేయాలని సూచించారు. శనివారం పెద్దేముల్ మండల పరధిలోని కందనెల్లి సమీపంలోని జీపీఆర్ గార్డెన్‌లో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒక్కటే అన్నారు. బీజేపీ పార్టీ రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని, ప్రతి వ్యక్తి అకౌంట్లో రూ. 15 లక్షల రూపాయలు వేస్తారని హామీ ఇచ్చి మోసం చేసిందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం ఏ హక్కుతో తెలంగాణలో ఓట్లు అడుగుతున్నారో మనం ప్రశ్నించాలన్నారు. గత హామీలను నిలబెట్టుకోలేదని అన్నారు. మోడీ ప్రభుత్వం రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పి సగం వరకు ఆదాయం పడిపోయేలా చేసిందని

మిగతా 2లో

## చేవెళ్ల గడ్డమీద ఎగిరేది కాషాయం జెండానే

మహేశ్వరంలో విశ్వేశ్వర్‌రెడ్డి విస్తృత ప్రచారం





కందుకూరు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 13) : చేవెళ్ల పార్లమెంట్ స్థానంలో కాషాయ జెండా ఎగరడం ఖాయమని ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా శనివారం కందుకూరు మండలం చిప్పలపల్లి,దన్నారం, పులిమామిడి, నేదునూరు, దాసర్లపల్లి, ముచ్చర్ల, మీర్ఖాన్‌పేట్, ఆకులమైలారం, గుమ్మడవెల్లి, బేగంపేట్ గ్రామాల్లో జరిగిన ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారి ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్. మహేశ్వరం నియోజకవర్గంలో బీజేపీకి అత్యధిక ఓట్లు వేసి ప్రధాని నరేంద్రమోడీ గారిని మూడోసారి అధికారంలోకి సుకొద్దామన్నారు. గ్రామాలకు కేంద్రం ఇచ్చే నిధులు తప్పా... రాష్ట్ర ప్రభుత్వం చేసింది ఏమీ లేదని విమర్శించారు. ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, కన్వీనర్ దేవేందర్ రెడ్డి, ఎంపీపీ మంద జ్యోతి పాండు,మండల అధ్యక్షులు అశోక్ గౌడ్, మాజీ సర్పంచ్ సాధ మల్లారెడ్డి, నిమ్మ అంజిరెడ్డి, సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి అంజన్ సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్‌లో సునితారెడ్డి ఇంటింటా ప్రచారం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 13): కంటోన్మెంట్ నియోజ కవర్గంలో ఇంటింటా ప్రచారం నిర్వహించిన మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునిత మహేందర్ రెడ్డి మరియు కంటోన్మెంట్ ఉప ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ గణేశ్. ఈ ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ మరియు కంటోన్మెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. గాంధీనగర్, కాకాగుడా, లక్ష్మీ నగర్, సాకలి బస్తీ, లాల్ బజార్, శాస్త్రి నగర్, చిన్న కమెల, పెద్దమ్మ టెంపుల్, రసూల్ పుర, ఇందిరమ్మ నగర్, రీసాల బజార్, చింతల్ బస్తి, వడ్డెర బస్తి, అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాసానిని గెలిపించి... బీసీల ఐక్యత చాటాలి



**మొదటిపేజీ తరువాయి...**
పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా తాను నిర్వహించిన ఈ తొలి సభకు తరలివచ్చిన మీఅందరినీ చూస్తుంటే... కాసాని విజయం పెద్ద కష్టమేమీ కాదని కేసీఆర్ స్పష్టం చేశారు.

**బీజేపీపై విమర్శనాస్త్రాలు**

గత పది సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణాకు చేసిందేమీ లేదని కేసీఆర్ ఆరోపించారు. ఎన్నికలొస్తే... చాలు అయితే మోడీ పేరు చెప్పడం, లేదంటే ఈడీతో బెదిరిస్తూ... రాజకీయాలు చేయడం బీజేపీకి అలవాటుగా మారిందని కేసీఆర్ విమర్శించారు. ఓ వైపు అబద్ధపు హామీలతో కాంగ్రెస్, మరోవైపు మతపిచ్చితో బీజేపీ చెబుతున్న మాటలను నమ్మి వారికి ఓటేస్తే... రాబోయే ఐదేళ్లు ఇబ్బందులు తప్పవని కేసీఆర్ జోష్యం చెప్పారు. పదేళ్ల కాలంలో దాదాపు 150 ఉత్తరాలు రాసినా... తెలంగాణాకు కనీసం ఒక్క మెడికల్ కాలేజీ మంజూరు చేయలేదని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం రైతుకు మద్దతు ధర ఇవ్వలేని కేంద్ర ప్రభుత్వం ఏం మోహం పెట్టుకొని ఓట్లు అడుతుందో గ్రామాల్లో ప్రజలు నిలదీయాలని కేసీఆర్ పిలుపు నిచ్చారు. ఇంతకాలం తాము అధికారంలో ఉండి... కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ అడిగితే ఇవ్వలేదు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఇవ్వలేదు. కానీ కేవలం మతం ఉచ్చులో ప్రజలను పడేసి మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని సీఎం కేసీఆర్ దుయ్యబట్టారు. ఇదిలా ఉండాగా... చేవెళ్ల సిట్టింగ్ ఎంపీగా ఉన్న రంజిత్‌రెడ్డి పార్టీ మారడంపై కేసీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేవలం బీఆర్ఎస్ పేరుపై ఎంపీగా విజయం సాధించిన రంజిత్‌రెడ్డికి పార్టీ ఏం తక్కువ చేసిందని ప్రశ్నించారు. సీఎం పదవి పోయిన వెంటనే ఇంత ఘోరమా..? రాజకీయ బిక్ష పెట్టిన బీఆర్ఎస్‌ను వదిలి కాంగ్రెస్‌లో చేరి ఆయన ఏం సాధిస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**చేవెళ్ల గడ్డపై గులాబి జెండా ఎగరాలి : మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి**

చేవెళ్ల గడ్డపై గులాబి జెండా ఎగరేసేందుకు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితాఇంద్రారెడ్డి అన్నారు. చేవెళ్ల ఫరా కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఆమె కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ 96 కులాలను ఒకే తాటిపైకి తీసుకొచ్చారని, ఆలాంటి వ్యక్తిని చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా కేసీఆర్ నియమించడంతో చేవెళ్ల సీటును బీఆర్ఎస్ కైవసం చేసుకున్నట్లేనని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కరెంట్ కోతలు మొదలయ్యాయని తెలిపారు. 24 గంటల కరెంట్, రైతుబంధు, రైతుబీమా, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ లాంటి గొప్ప పథకాలు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు సూచించారు.



**అన్ని కులాలతో అనుబంధం ఉంది : అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్**

తనకు అన్ని కులాలతో అనుబంధం ఉందని, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా కేసీఆర్ తనకు అవకాశం ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నట్లు అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ అన్నారు.చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విషయం తెలియగానే ఉపాధ్యాయ సంఘాలు, ఉద్యోగులు అండగా నిలిచేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. 96కులాలను ఏకం చేసి వారి సమస్యలను పరిష్కరించేందుకు పోరాటం చేశానని తెలిపారు. అన్ని కులాలతో నాకు అనుబంధం ఉందన్నారు. చేవెళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ కైవసం చేసుకుని కేసీఆర్‌కు మొట్టమొదటి సీటుగా బహుమతి ఇస్తామని తెలిపారు. నా గెలుపు కోసం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాష్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు పైలెట్ రోహిత్‌రెడ్డి, కొప్పుల మహేశ్వర్‌రెడ్డి, మెతుకు ఆనంద్ రాత్రి, పగలు చాలా కష్టపడుతున్నారని, వారికి రుణపడి ఉంటానని తెలిపారు.

**కేసీఆర్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి : ఎమ్మెల్యే కాలె యాదయ్య**

కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి సాధించిందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. 14ఏళ్లు కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమాభివృద్ధి పథకాలు చేపట్టారన్నారు. 29రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్ర పాలన ఆదర్శంగా నిలిచిందన్నారు. భవిష్యత్తు తరాలకు తెలిసే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. అప్పుడేట్లుండే తెలంగాణ ఇప్పుడేట్లయింది తెలంగాణ అనే రీతిలో తీర్చిదిద్దారని, ఈసీ, మూసీల మీద 10 బ్రిడ్జీల నిర్మాణాలు మంజూరు చేశారని, 111జీవో సడలించి అన్ని రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, పదేళ్లలో నిమిషం పాటు పోని కరెంట్ నాలుగు నెలల్లో కరెంట్ ఎప్పుడోస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని విధంగా మారిందన్నారు. కరెంట్ కోతలతో కన్వెటర్లు, ఇన్వెటర్లు తెచ్చుకునే రోజులు వచ్చాయన్నారు. మిషన్ భగీరథ పథకం చేపట్టి ప్రతి ఇంటికి నల్లా నీళ్లు తెచ్చారని గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీలు సురభివాణి దేవి, ఎగ్గె మల్లేష్, దయానంద్, మాజీ మండలి చైర్మెన్ స్వామిగౌడ్, మాజీ ఎమ్మెల్యే పొన్నాల లక్ష్మయ్య, యువనేత కార్తీక్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, టీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి చటారి దశరథ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ మిట్ట వెంకట్‌రంగారెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**సభ విజయవంతం**

చేవెళ్లలో కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభ విజయవంతం కావడంతో కార్యకర్తల్లో నూతనుత్తేజం నెలకొంది. కేసీఆర్ ప్రసంగం కొనసాగిస్తున్న తరుణంలో పార్టీ కార్యకర్తలు సీఎం కేసీఆర్ అంటూ.... పెద్ద ఎత్తున్న నినాదాలు చేశారు. గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని అధినేత కార్యకర్తలకు సూచించడంతో కేరింతలతో సభ దద్దరిల్లింది. ప్రజాఆశీర్వాద సభ విజయవంతం చేయడంలో మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రత్యేక చొరవ తీసుకున్నారు.

**భారీగా వెలసిన కటౌట్లు, బ్యానర్లు**

చేవెళ్లలో కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభ ఉండడంతో చేవెళ్ల పట్టణ కేంద్రం గులాబిమాయంగా మారింది. భారీ కటౌట్లు, బ్యానర్లతో సభ ప్రాంగణం నిండిపోయింది. సభ నలుమూలాల కేసీఆర్, అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కటౌట్లు, బ్యానర్లు, గులాబి జెండాలతో నిండిపోయింది. గాయకుడు రసమయి బాలకిషన్ పాటలతో ఆకట్టుకున్నారు.



# చేవెళ్ళలో కాంగ్రెస్‌కు... భారీ మెజార్టీ ఖాయం

**మొదటిపేజీ తరువాయి...** విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఖతమైపోయిందని మునుముందు బిజెపి పార్టీ కూడా కనపడదని వ్యాఖ్యానించారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వహిస్తోందని విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ తమ ప్రయోజనాల కోసం అలజడి సృష్టించడమే తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు.

30 రోజులు నాకోసం కష్టపడితే? ఐదేండ్లపాటు నేను మీకోసం కష్టపడతా:ఎంపి అభ్యర్థి రంజిత్ రెడ్డి

తన కోసం ఈ 30 రోజులు కష్టపడితే? రానున్న ఐదేండ్లు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సామాన్య ప్రజల కోసం పని చేస్తానని చేవెళ్ళ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి. రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. ఇక అయోధ్య రాముడు అందరివాడని... కానీ బిజెపి నేతలు అయోధ్య రామ మందిరం మేమే నిర్మించామని దేవుడు పేరు చెప్పి ఓట్లు అడగడం ఏంటని ఆయన ప్రశ్నించారు. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ చందాల సహకారంతో అయోధ్యలో రామ మందిరం నిర్మించుకున్నామని, కానీ బిజెపి నేతలు తామే నిర్మించమని చెప్పుకొని... రాముని అడ్డం పెట్టుకొని.. ఓట్లు అడగడం సిగ్గుచేటు అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రతి కార్యకర్త 30 రోజులు కష్టపడితే... ఐదేండ్ల పాటు వారి కోసం తాను కష్టపడతానని రంజిత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు. బిజెపి పార్టీ మతాల మధ్య చిచ్చు పెడుతుందని మండిపడ్డారు. తాను సర్వ మతాలను గౌరవిస్తానని అన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎప్పుడు కూడా ప్రజలకు అందుబాటులో లేరని ఆరోపించారు. సమస్యల గురించి ప్రజలు కొండా విశ్వేశ్వర్ ఇంటికి వెళితే అపార్ట్మెంట్ తీసుకొని రావాలని చెప్పడం ఏంటని ప్రశ్నించారు. కరోనా సమయంలో ఏ ఒక్కరికి చిన్న సహాయం చేయలేరని ఆరోపించారు. ప్రజలకు అందుబాటులో ఉండే నేను కావాలా.. అందుబాటులో లేని కొండ విశ్వేశ్వర్ రెడ్డి కావాలా..వేరే ఆలోచన చేసుకోవాలని ఓటు వేయాలని సూచించారు. పరిగి ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని ఇంటికి సిమెంట్ లేకుండా ఎలా కట్టలేమో పార్టీకి కూడా కార్యకర్తలు లేనిది పార్టీ పటిష్టంగా ఉండదని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికారంలోకి తెచ్చేందుకు ఏ విధంగా పనిచేశామో ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ను గెలిపించేందుకు అదే విధంగా పనిచేయాలన్నారు. బూత్ కమిటీ సభ్యులందరూ కలిసి కట్టుగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు పాత నాయకులతో కలిసి ఐక్యంగా ముందుకు వెళ్లాలన్నారు. ప్రతి ఒక్క ఓటరు ఇంటికి వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను, మ్యానిఫెస్టోను వివరించి కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ సత్య నారాయణ్ రెడ్డి,వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కల్వ సుజాత, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమల్, మాజీ డి సి సి బి అద్యేక్షుడు లక్ష్మా రెడ్డి, గాజీ పూర్ నారాయణ్ రెడ్డి, సత్యం రెడ్డి,సునీతా సంపత్, రవి గౌడ్, రాకేష్ మహారాజ్, జడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ రావూఫ్,మైనార్టీ సేల్ అద్యేక్షుడు రియాజ్,అజయ్ ప్రసాద్, ప్రభాకర్ గౌడ్,ఉప్పర మల్లేశం,, నీరజ బాల్ రెడ్డి,పెద్దేముల్ వైస్ ఎంపీపీ మధులత పెద్దేముల్ మండల పార్టీ అద్యేక్షుడు కొండా పూర్ గోపాల్, యువ నాయకులు మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఖాళీ.!

మొదటిపేజీ తరువాయి... తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి రేవంత్ వారికి తన చేతుల మీదుగా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ శరత్ చంద్రా రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



**ఘట్కేసర్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారి వివరాలు**

కాంగ్రెస్ లో చేరిన వారిలో జిల్లాలోని ఘట్కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, సాల్లూరి నాగ జ్యోతి నర్సింగ్ రావు ,సయ్యద్ జాంగిర్ లు ఉన్నారు.

జవహర్ నగర్ నుంచి అలాగే జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ నుండి కుతాడి శ్రీను, కార్పోరేటర్లు కుతాడి శ్రీకాంత్, మెట్టు ఆశ కుమారి, కో- ఆప్షన్ సభ్యులు ఎండి. నూరుద్దీన్ ఫారుక్, కో - ఆప్షన్ గండి నరసింహులు ఉన్నారు.

నాగారం మున్సిపల్ నుంచి :..

అదేవిధంగా, నాగారం మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,మాజీ జడ్పిటిసి బండారి రమాదేవి, కౌన్సిలర్లు మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, అన్నం రాజు సుమిత్ర సురేష్,సుర్వీ శ్రీనివాస్ గౌడ్, పీఎసిఎస్ డైరెక్టర్ భూపాల్ రెడ్డి,మాజీ మాదిరెడ్డి ఎంపీపీ స్వప్న వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నవనీత, కో-ఆప్షన్ సభ్యులు ఆదం షఫీ ,గణపురం కొండల్ రెడ్డి, బిఆరెస్ వైస్ ప్రెసిడెంట్ ముద్రగణం మహేష్ లు ఉన్నారు.

**తూంకుంట మున్సిపల్ నుంచి**

జిల్లాలోని తూముకుంట మున్సిపాలిటీ కౌన్సిలర్ రజిని వేణుగోపాల్ రెడ్డి, కో - ఆప్షన్ సభ్యులు సయ్యద్ బేగం తదితరులున్నారు.



**ధమ్మాయి గూడ మున్సిపల్ నుంచి:..**

ఇక దమ్మాయిగూడ మున్సిపాలిటీ కౌన్సిలర్ పాండాల అనురాధ యాదగిరి గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు కిరణ్ గుప్తా, వెంకట్ చారి, సంతోష్,బాలరాజు, కిషోర్ రెడ్డి లు కాంగ్రెస్ లో చేరిన వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గం లోని పార్టీ సీనియర్ నాయకులు,పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలల్లో ఉచిత శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలి

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్



వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం.

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13)ః అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 20వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ ఎప్ సెట్ – నీట్ పరీక్షను నిర్వహిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ తెలిపారు. ఈ మేరకు శనివారం నాడు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో మోడల్ ఎప్ సెట్ – నీట్ పరీక్షల పోస్టర్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ రాష్ట్ర కార్యాలయంలో విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాల నుంచి మోడల్ ఇంజనీరింగ్, నీట్ ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నామని ఈ మోడల్ పరీక్షలు విద్యార్థులకు పరీక్షల పట్ల అవగాహన కల్పిస్తూ భయాన్ని పోగొడుతూ ప్రభుత్వం ఎప్ సెట్ – నీట్ ప్రవేశ పరీక్షల కోసం ప్రభుత్వ కళాశాలల్లో ఉచిత క్లాసులు నిర్వహించాలని రెండు సంవత్సరాల నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎప్ సెట్ – నీట్ ప్రవేశ పరీక్ష కోచింగ్ ఎత్తివేశారని దీంతో విద్యార్థులు ప్రైవేట్ కళాశాలల్లో కోచింగ్ తీసుకునే పరిస్థితి వచ్చిందని అన్నారు.

వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కూడా ఉచిత కోచింగ్ ఏర్పాటు చేసి పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఎప్ సెట్,నీట్ కోచింగ్ అందుబాటులో తీసుకురాగలనీ ,ప్రైవేట్ ,కార్పొరేట్ జూనియర్ కళాశాలలు, ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల వారు ఎప్ సెట్– నీట్ కోచింగ్ పేరుతో విద్యార్థుల వద్దనుండి వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని, కనీసం ఎక్కడ కూడా సరిపడ వసతి సౌకర్యం కల్పించడం లేదని, అనుమతి లేకుండా అనేక ప్రైవేట్ కళాశాలల్లో, కోచింగ్ సెంటర్లను నిర్వహిస్తున్న అధికారులు ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు.ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 20వ తేదిన నిర్వహించే మోడల్ ఎప్ సెట్ మరియు నీట్ పరీక్ష విజయవంతానికి విద్యార్థులు కృషి చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉచిత కోచింగ్ ఇవ్వాలని మణికంఠ రెడ్డి,పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ గ్యార క్రాంతి, గ్యార నరేష్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు చైతన్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





కీసరగుట్ట భవాని రామలింగేశ్వర స్వామి వారిని మరియు కీసర ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న మల్కాజ్ గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి తనయుడు పట్నం రినేష్ రెడ్డి దర్శించుకున్నారు. ఆయనతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు....

కీసర, మేజర్ న్యూస్:

# లోక్ సభ ఎన్నికల్లో లక్ష్మాపూర్ నుంచి భారీ మెజార్టీ ఇస్తాం..

## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13):వచ్చే లోక్ సభ ఎన్నికల్లో లక్ష్మా పూర్ గ్రామం నుంచి భారీ మెజారిటీ అందిస్తామనని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మలపల్లి నర్సింలు అన్నారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయడమే మా కర్తవ్యంగా పనిచేస్తాం అని పేర్కొన్నారు. ప్రజల్లోకి వెళ్లడానికి కమిటీ అధ్యక్షులను నియమించమన్నాను. ఆదివారం ముడు చింతలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అధ్య క్షతనలో మండల వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా కటికెల గోపిని, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏళ్లగొని సంతోష్ కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా బందెల యాదగిరి నీ ఎన్నుకున్నారు.ఈ స మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఎలక్షన్లో లక్ష్మాపూర్ నుంచి అత్యంత మెజార్టీ తీసుకొచ్చే విధంగా పనిచేస్తామన్నారు. ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఊతపదంగా మారిందని ప్రజలు అలాంటి పార్టీలను నమ్ముతలేరని కాంగ్రెస్ పార్టీ దేశంలోని పేరున్న పార్టీ కష్టపడి పనిచేసే వారికి అండగా ఉండే పార్టీ ప్రజల్లో ఉండే పార్టీ ప్రజలు నమ్మే పార్టీ ప్రజలు కాంగ్రెస్ పార్టీని మంచి మెజార్టీతో గెలిపిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకుడు గోనె మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి జగన్నాథం, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు లక్ష్మా రెడ్డి, మండల వైస్ ప్రెసిడెంట్ కీసరి నర్సింలు, సీనియర్ నాయకుడు ఉద్దమరీ వెంకటేష్, మండల కాంగ్రెస్ పార్టీ కోశాధికారి మర్యాల వీరేశంగుప్త, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కటికెల వైద్యనాథ్, గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నవీన్ గౌడ్, ఎంసిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెర్రీ పోతుల నర్సింలు, ఎంసిపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ వెంకట రమణ రెడ్డి, ఉద్దమర్రి గ్రామ మాజీ సర్పంచ్ బాల్ నర్సింహ, రాజేందరప్రసాద్, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలి వెళ్లిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు

● జండా ఊపి ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి







సభకు బయలుదేరిన నాయకులు

పూడూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13)ః చేవెళ్లలో పట్టణంలో నిర్వహిస్తున్న పార్లమెంట్ ఎన్నికల భారీ బహిరంగ సభకు పూడూరు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలి వెళ్లారు. పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు చేవెళ్ల పార్లమెంటులో జరిగే మొట్టమొదటి బిఆర్ఎస్ పార్టీ సభకు పార్టీ నాయకులు కార్యకర్తలు నూతన ఉత్సాహంతో బయలుదేరి వెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే మహేష్ రెడ్డి నాయకులలో నూతన ఉత్సాహాన్ని నింపి మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మల్లేశం, మాజీ ఏఎంసీ చైర్మన్ అజారుద్దీన్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రాయిస్ అహ్మద్ ఖాన్, పార్టీ సీనియర్‌నాయకులు కృషి రత్న అవార్డు గ్రహీత సిఎచ్ నర్సింమా, సీనియర్‌నాయకులు నీరటి నర్సిములు, యూత్ ప్రెసిడెంట్ నవీన్, సతీష్ పంతులు, శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ హరీశ్వర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాజేందర్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రామచంద్రయ్య, బాసిద్, పాండు ముదిరాజ్, కురుమ శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ ప్లాంటును సందర్శించిన రాష్ట్ర పంచాయత్ రాజర్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా



ప్లాంటును పరిశీలిస్తున్న సందీప్ కుమార్ సుల్తానియా

పరిగి మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14)ః పరిగి మండల పరిధిలోని జాఫర్ పల్లి గ్రామంలో ఉన్న మిషన్ భగీరథ ప్లాంటు ను రాష్ట్ర పంచాయత్ రాజర్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా శనివారం స్థానిక జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి సందర్శించారు. వాటర్ ప్లాంట్ తిరిగి ప్లాంటులో నీటి శుద్ధి ప్రక్రియను పరిశీలించారు. నీటి సరఫరా వివరాలను అధికారులు మ్యాప్ ద్వారా వివరించారు. అక్కడి నుండి అధికారులు తాండూరుకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్ర మంలో ఉన్న తాధికా రులు పరిగి మండల తహశీల్దార్ ఆనంద్ రావు తదిత రులు పాల్గొన్నారు.



నీటి సరఫరా వివరాలను మ్యాప్ ద్వారా వివరిస్తున్న అధికారులు

# శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ పూజల్లోమున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి



ఘట్కేసర్ రూరల్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 13):పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ శ్రీ సురమాంబ సమేత శ్రీ కంఠమహేశ్వర స్వామి ఆలయం ద్వితీయ సంవత్సరం వార్షికోత్సవం వేడుకలలో శనివారం మున్సిపాలిటీ చైర్మన్ బోయవల్లి కొండల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్లు సుర్వీ రవీందర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, నాయకులు పోలగోని వెంకట స్వామి, కాసుల దానయ్య, యంజాల శంకర్ గౌడ్, అల్వాల దర్శన్ గౌడ్, యంజాల భాస్కర్ గౌడ్, చిన్న శంకర్ గౌడ్, బాలగోని శ్రీనివాస్ గౌడ్, కృష్ణగౌడ్, అబ్బవతి నర్సింహా, రాధారం యాదగిరి, బాలగోని విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో చేరిన ఘట్కేసర్ చైర్ పర్సన్ పావని జంగయ్య యాదవ్

ఘట్కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 13):ఘట్కేసర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ దంపతులు సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సారధ్యంలో నగరానికి వెళ్లి సీఎం సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వీరితో పాటుగా ఘట్కేసర్ మున్సిపల్ కౌన్సిలర్ సల్లూరి నాగజ్యోతి కాంగ్రెస్‌లో చేరారు.



# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : పీసీసీ సభ్యులు వై.అమరేందర్ రెడ్డి




కందుకూరు, మేజర్ న్యూస్ ( ఏప్రిల్ 13): ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను ప్రజలలోకి తీసుకెళ్లి ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డిని గెలిపించాలని పీసీసీ సభ్యులు, కందుకూరు మండల ఇంచార్జీ ఎల్మటి అమరేందర్ రెడ్డి తెలిపారు. శనివారం కందుకూరు మండల కేంద్రం లో చేవెళ్ల పార్లమెంట్ స్థాయి సమావేశం కందుకూరు మండల జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో బూత్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా ఇంచార్జి ఎలమేటి అమరెందర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరుగ్యారెంటీ కార్డు హామీలను ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మేజరిటీ తో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రచార కమిటీ మెంబర్ సరికొండ మల్లేష్, మాజీ గ్రంధాలయ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, వైస్ ఎంపీపీ శమంత ప్రభాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి,మైనారిటీ నియోజకవర్గం అధ్యక్షులు అహ్మద్ బామ్,మాజీ ఎంపీటీసీ సరికొండ పాండు, వట్నాల ఈశ్వర్ గౌడ్, మాజీ సర్పంచ్ అనేగౌని పాండు గౌడ్ ,మండల్ కో –ఆర్డినేటర్ మొహ్మద్ అఫ్జల్ బేగ్, సీనియర్ నాయకులు ఢిల్లీ శ్రీధర్ ముదిరాజ్,చిర్ర సాయిలు, సరికొండ జగన్,వీర రెడ్డి,రాంరెడ్డి,భూపాల్ రెడ్డి, పాండురంగ రెడ్డి, వరికుప్పల బాబు, కంబాలపల్లి విష్ణు వర్ధన్ రెడ్డి కత్తుల వెంకటేష్ ,నీలం వెంకటేష్, నేచ్య నాయక్,బాలకృష్ణ,శంకర్ నాయక్,వసంత్, సంజీవరెడ్డి,బాలకృష్ణ,సరికొండ చిన్న జగన్,ఎండి. రహీమ్, దస్తగిరి, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య కార్మికులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**▶▶ చేపల మృతితో మత్స్య కార్మికులు ఆందోళన ▶▶ ఎన్ఆర్జిఎస్ నిధుల నుండి ముండ్ల కంప తీసివేయండి ▶▶ మత్స్య కార్మిక సంఘం అధ్యక్షుడు సింగారం వెంకటయ్య**

యాచారం మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13): మత్స్య కార్మికులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మత్స్య కార్మిక సంఘం అధ్యక్షుడు సింగారం వెంకటయ్య. ప్రధాన కార్యదర్శి గుడ్ల నరసింహ శనివారం అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మండల పరిధిలో చింతపట్ల లక్ష్మీ చెరువులో చేపలు పట్టడం జరిగింది. వేసవికాలం లో ఎండలు తీవ్రంగా ఉండడం వలన భూగర్భ జలాలు అడుగంటి పోయింది. చెరువులో సర్కారు కంపచెట్లు ఉండడం వలన చేపలు ఎండలకు తట్టుకోలేక కిందికి పోయే సమయంలో కంప చెట్లు ముండ్లు కుచ్చుకోవడం వలన చేపలు మృాఎతి చెందడం జరిగింది ఎన్.ఆర్.జి.ఎస్ నిధుల నుండి..సర్కార్ ముండ్ల చెట్లను తీసివేయాలి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో యాచారం మండలంలో చింతపట్ల గ్రామంలో లక్ష్మీ చెరువు రెండవది.. ఈ చెరువు ను మత్స్య కార్మికులు చేపలే జీవనాధారం అనుకుని జీవిస్తున్నారు. వారి కుటుంబాలను ఇప్పుడిప్పుడే ఆర్థికంగా అభివృాఎద్ధి చంవుతున్నారు. అధికారులు చొరవ తీసుకొని నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని కోరుతున్నారు. ఈ



కార్యక్రమంలో కమిటీ సభ్యులు గుండ్ల యాదయ్య. మాదరగొని కృాఎష్ణయ్య. గుండ్ల రాములు. జంగయ్య. మాదరగొని వెంకటయ్య .మాదరగొని నరసింహ. మాద రగొని సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్13):శ్రీ సిద్ధి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శనివారం మొదటిరోజు అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ప్రారంభమయ్యాయి.బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి,మామిడిపల్లి రంగనాయకుల కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ సిద్ధి



రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ శివ పంచాయతన, ధ్వజస్తంభయంత్ర,విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయాన్ని పూలతో అందంగా తీర్చిదిద్దారు.మొదటిరోజు వేద పండితులచే గణపతి పూజ, ఋత్విక్ వరణము, శివపంచాయతన కలశ స్థాపనం మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు,12వ డివిజన్ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్ పర్యవేక్షణలో ఈ పూజా కార్యక్రమాలు మూడు రోజులపాటు ఘనంగా జరగనున్నాయి.ఈ ఉత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.



గండిపేట్, మేజర్న్యూస్ (ఏప్రిల్ 13) :చేవెళ్లలో బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన భారీ బహిరంగ సభకు నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ చైర్మెన్ రేఖాయాదగిరి, వట్టినాగులపల్లి మాజీ ఎంపీటీసీ నాగేష్ యాదవ్ల ఆధ్వర్యంలో వందలాది మంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.

నార్సింగి మున్సిపాలిటీ17 వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి, వైస్ చైర్మెన్ వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల సభకు తరలివెళ్తున్న కార్యకర్తలు, నాయకులు



# అభయాంజనేయ స్వామి పునః ప్రతిష్ఠ పూజలలో పాల్గొన్న... అందెల



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 13): నాదర్గుల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ విగ్రహ పునః ప్రతిష్ట పూజా కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందేల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ విగ్రహ పునః ప్రతిష్ట పూజా కార్యక్రమంలో పలువురు నేతలతో పాటు భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ.... నాదర్గుల్ గ్రామ ప్రజలందరికీ అభయాంజనేయ స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అలాగే ప్రజలందరిపై స్వామి యొక్క కృపా కటాక్షాలు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, ఏనుగు రామిరెడ్డి, కార్పొరేటర్లు శ్రీధర్ రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, రామోజీ అమితా శ్రీశైలం చారి, మంత్రి మహేశ్వర రవికాంత్ గౌడ్, తోట అరవింద్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ చుక్క శివ కుమార్‌తో పాటు చేవెళ్ల సభకు తరలి వెళ్లిన కార్యకర్తలు




బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 13): బడంగ్పేట్ 12వ డివిజన్ కార్పొరేటర్ చుక్క శివకుమార్ తోపాటు పలువురు కార్యకర్తలు శనివారం సాయంత్రం చేవెళ్లలో మాజీ ముఖ్యమంత్రి భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిర్వహిస్తున్న బహిరంగ సభకు తరలి వెళ్లారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మామిడిపల్లి 12వ డివిజన్ కార్పొరేటర్ చుక్క శివకుమార్ ఆధ్వర్యంలో చేవెళ్లలో నిర్వహిస్తున్న మాజీ సీఎం బహిరంగ సభకు డివిజన్ నుండి తండోపతండాలుగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి గ్రామస్తులు మహిళలు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

# అంగన్వాడి కేంద్రానికి ఫ్యాను బహుకరించిన నరేందర్ ముదిరాజ్



కందుకూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13): అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాను బహుకరించి సామాజిక దృక్పథాన్ని చాటుకున్నారు. వివరాలలోకి వెళ్తే కందుకూరు మండలం కొత్తగూడ బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు తాళ్ల నరేందర్ ముదిరాజ్ సహృదయంతో సీలింగ్ ఫ్యాన్ ను అందించారు. ఎండాకాలంలో చిన్నారులు ఉక్కపోతకు గురికాకుండా ఫ్యాన్ అందించడం జరిగిందని నరేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు వెంకటేష్ గౌడ్, మాజీ వార్డు సభ్యులు శేఖర్ రెడ్డి, శ్రీశైలం, అంగన్వాడీ టీచర్ సరస్వతి, ఏఎన్ఎం అర్చన, ఆశ అనిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేసి ఎంపీని గెలిపించుకుందాం

• స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న గడ్డం ప్రసాద్ కుమార్.

కోటపల్లి,మేజర్‌న్యూస్( ఏప్రిల్ 13): గత అసెంబ్లీ ఎన్నికల్లో బాధ్యతగా కష్టపడి 10 సంవత్సరాల అహంకారపు టిఆర్ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చిన ఘనత కార్యకర్తలకి దక్కింది. త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ తరపున చేవెళ్ల ఎంపీగా బరిలో ఉన్న గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవలసిన అవసరం మనపై ఉందని అందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసే గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అసెంబ్లీ స్పీకర్,వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం కోటపల్లి మండలం బుగ్గపూర్ గ్రామం లోని డిఎంఆర్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్ నాయక్, వెంకటేశం ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ.... గత పది సంవత్సరాలుగా కొనసాగిన తెరాస నిరంకుశపు పాలనకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తేవడం జరిగిందని అన్నారు. అదేవిధంగా త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా బరిలో ఉన్న గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని అన్నారు. బిజెపి నాయకులు అయోధ్య రాముడిని అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తున్నారని అయోధ్య రాముడు అందరికీ దేవుడేనని, అయోధ్యలో కట్టిన గుడి కేవలం బిజెపి వారే కట్టలేదని అందరము చందాలు వేస్తేనే గుడి కట్టడం జరిగిందని గుర్తు చేశారు. నేడు గ్రామాలలో అయోధ్యలో రాముని గుడి కేవలం బిజెపి వారు మాత్రమే కట్టినారని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింగ్ నాయక్, రాష్ట్ర మైనారిటీ నాయకులు అన్సారి, సీనియర్ నాయకులు వెంకట్రాంరెడ్డి, శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేశం, మొగులయ్య, నరసింహారెడ్డి, మైపాల్ రెడ్డి, వెంకటయ్య, రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు.



# నేడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతి

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13): స్వాతంత్ర్య భారతవని సామాజిక స్వరూపాన్ని అవగతం చేసుకొని భావి భారతం ఎలా ఉండాలో రాజ్యాంగ రచన ద్వారా ముందే నిర్దేశించిన దార్శనికుడు, ముందుతరాలకు ఆదర్శంగా నిలిచిన మహోన్నత నాయకుడు, భారతరత్న డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ 133వ జయంతి సందర్భంగా శనివారం ప్రతీ గ్రామంలో ఘనంగా జరుపుకోవాలని అంబేడ్కర్ యువజన సంఘం కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు పిలుపునిచ్చారు. ప్రజల చీకటి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అంబేడ్కర్‌ను స్మరించుకుంటూ రాజకీయాలకతీతంగా జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని కోరారు.

★ **నేడు మహనీయులకు కొవ్వొత్తులతో నివాళులు**

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ జయంతి సందర్భంగా శనివారం మదర్ థెరిస్సా సేవా సమితి ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటలకు అంబేడ్కర్ చౌరస్తాలో మహనీయులకు కొవ్వొత్తులతో నివాళులు అర్పించనున్నట్లు శ్రీ గాయత్రి నర్సింగ్ హోం వైద్యులు కన్నోజు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనమే జయం సమస్త, పూలే అంబేడ్కర్ సేవా సమితి, సావిత్రిబాయి పూలే మహిళా రక్షణ వేదిక, మదర్ థెరిస్సా యువజన సేవా సమితి సభ్యులు పాల్గొంటారని తెలిపారు. బహుజన వాదులు, అభ్యుదయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# వెనకబడిన వర్గాల స్ఫూర్తి దాత బీపీ మండల్



హస్నాబాద్‌లో బీపీ మండల్ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న మాజీ సర్పంచ్ బీ.పకీరప్ప తదితరులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13): వెనకబడిన వర్గాల స్ఫూర్తిదాత బీపీ మండల్ అని మాజీ సర్పంచ్ బీ.పకీరప్ప అన్నారు. శనివారం బీపీ మండల్ 42వ వర్ధంతి సందర్భంగా హస్నాబాద్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీహార్‌లో యాదవర్గంలో జన్మించి సోషిల్ దళ్ అనే పార్టీని వెనకబడిన, దళిత వర్గాల కోసం స్థాపించి బీహార్‌లో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని నెలకోల్పిన మహనీయుడని కొనియాడారు. సమాజంలో బీసీలు ఎదుర్కొంటున్న వివక్షను ప్రశ్నించి ముఖ్యమంత్రి పదవీని సైతం వదులుకున్న వెనకబడిన వర్గాల పక్షపాతి అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రప్రకాశ్, నర్సన్‌గౌడ్, అంజిలయ్య, నర్సిములు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

• రూ.100 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు • వికారాబాద్ జిల్లాలో రూ.3 కోట్ల 54 లక్షలతో 1044 పంపుసెట్లు, 495 చేతి పంపులకు మరమ్మతులు • పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా



కాగ్నా సంపుహౌస్‌లో పంపు సెట్లను పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా

కొడంగల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13): తాగునీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా తెలిపారు. శనివారం వికారాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా తాండూర్ సమీపంలోని కాగ్నా వాగు నుంచి తాగునీటిని సరఫరా చేసే పంపు హౌస్‌ను వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ, మిషన్ భగీరథ ఉన్నతాధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి సరఫరా అంశం అత్యంత కీలకం కావడంతో తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రతీ రోజు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ఎక్కడైనా నీటి ఎద్దడి తలెత్తితే వెంటనే యుద్ధ ప్రాతిపదికన ప్రత్యామ్నాయ చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలతో అధికారులు పని చేస్తున్నారని వివరించారు. చేతి పంపులు, బోరు మోటార్‌లు, పైపులైన్‌ల మరమ్మలు లాంటివి సకాలంలో చేపట్టి నీటి సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అందుబాటులో ఉన్న అన్నీ వసతులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవడం జరుగుతుందని, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో పశువుల కోసం నీటి తొట్లను ఏర్పాటు చేసేందుకు పశుసంవర్ధక శాఖ అధికారులకు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్‌కుమార్ సుల్తానియా

ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. కాగ్నా వాగు ఇంటెక్ వెల్ నుంచి కొడంగల్, యాలాల మండలాల్లోని గ్రామాలకు తాగునీరు 2.5 యంఎల్‌డీ సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. నీటి స్వచ్ఛతను తెలుసుకునేందుకు వీలుగా ప్రతీ గ్రామ పంచాయతీకి క్లోరోస్కోప్ కిట్‌లను పంపిణీ చేసినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.100 కోట్ల నిధులతో 19605 చేతి పంపులు, 14708 సింగిల్ ఫేజ్, 5 హెచ్‌పీ పంపు సెట్లు, 605 మంచి నీటి బావులు, 662 కిలో మీటర్ల మేర ఇంట్రా పైపులైన్ మరమ్మతులను స్పెషల్ డ్రైవ్‌లో చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా వికారాబాద్ జిల్లాకు రూ.3 కోట్ల 54 లక్షలు మంజూర్ కాగా 1044 పంపు సెట్లు, 495 చేతి పంపులకు మరమ్మతులు చేయించామని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 23975 గ్రామాలకు 37002 ఓహెచ్ఎస్ఆర్‌ల ద్వారా ప్రతీ ఇంటికి మిషన్ భగీరథ తాగునీటిని అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ పది రోజులకోసారి ఓహెచ్ఎస్ఆర్‌లను క్లోరినేషన్ చేసి పరిశుద్ధమైన తాగునీటిని ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఇంజనీర్ ఇన్ చీఫ్ కృపాకర్‌రెడ్డి, చీఫ్ ఇంజనీర్ చెన్నారెడ్డి, ఎస్ఈ ఆంజనేయులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు బాబు శ్రీనివాస్, చల్మారెడ్డి, వెంకటరమణ, జడ్పీ సీఈవో సుధీర్, డీపీవో జయసుధ, డీఆర్‌డీవో శ్రీనివాస్, కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ ప్రత్యేక అధికారి కే.వెంకట్‌రెడ్డి, కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా

# నేడు మిట్టకోడూర్ గ్రామములో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అద్యక్షులు

పరిగి, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 14)ః పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నేడు పరిగి మండలం మిట్టకోడూరు గ్రామంలో చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ టి. రాం మ్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నట్లు పరిగి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పరశురామ్ రెడ్డి, పట్టణ అద్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ అన్నారు. శనివారం పరిగి పట్టనంలోని ఎమ్మెల్యే నివాసంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పూడూరు మండలం రాకంచెర్ల నుంచి మిట్టకోడూరు వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పరిగి పట్టణంలో అంబేద్కర్ అంబేత్కర్ గారి విగ్రహానికి నివాళులు అర్పిస్తారని తెలిపారు. మిట్టకోడూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం కార్యక్రమం భాగంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ఎంపీ రంజిత్ రెడ్డి లు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు, పూడూరు, పరిగి మండలాల కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాద యాత్ర విజయవంతం

**▶▶ బ్రహ్మారథం పట్టిన ప్రజలు ▶▶ బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



కందుకూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13) :చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ లో తాను చేపట్టిన ప్రజా ఆశీర్వాద యాత్ర విజయవంతం అయిందని చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. యాత్ర చివరి రోజు సందర్భంగా శనివారం మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండలంలో ఆయన ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. నామినేషన్ కు ముందు ప్రజలందరి ఆశీర్వాదం తీసుకోవడానికే శంషాబాద్ అమ్మపల్లి దేవాలయం నుండి యాత్రను చేపట్టానన్నారు. 26 మండలాలు 14 రోజులు,18 వందల కిలోమీటర్ల ఈ యాత్ర కు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని ఆయన చెప్పారు. యాత్రలో భాగంగా గ్రామాలకు వెళ్లిన తనకు మహిళలు, యువకులు ఘన స్వాగతం పలికారన్నారు. వేలాది మంది స్వచ్ఛంధంగా తరలివచ్చి భారతీయ జనతా పార్టీలో చేరారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. మాజీ జడ్పీటీసీలు,ఎంపీటీసీలు,సర్పంచ్ లు బీజేపీలో చేరి మద్దతు తెలిపారని పేర్కొన్నారు, ప్రజలందరి ఆదరాభిమానాలను చూశాక తాను 3 లక్షల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించబోతున్నానని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి సీన్ లేదని,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజాబలం లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా భారతీయ జనతా పార్టీ బీఆర్ఎస్ తో కుమ్మక్కైందని తప్పుడు ప్రచారంతో కాంగ్రెస్ లబ్ధి పొందిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కుటుంబ పాలన, కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలే కాంగ్రెస్ పార్టీని గెలిపించాయని ఆయన చెప్పారు. కానీ లోక్ సభ ఎన్నికల్లో ఆ పరిస్థితి ఉండదని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు కూడా ఈ సారి తన గెలుపు కోసం పని చేయడానికి సిద్దమయ్యారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ నేతలను వేధించిన రంజిత్ రెడ్డి చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డిపై ఫైరయ్యారు కొండా విశ్వేశ్వర్ రెడ్డి. రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ లో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. దీంతో వారంతా ఇప్పుడు రంజిత్ రెడ్డికి సహకరించడం లేదన్నారు. ఓటమి భయం పట్టుకోవడంతో రంజిత్ రెడ్డి కులాలు, మతాల పేరిట ఓట్లు అడుక్కుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో లో చేవెళ్ల లోక్ సభ సెగ్మెంట్ పరిధిలోని బీజేపీ ముఖ్యనాయకులు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అనుచరులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు, నియోజకవర్గం కన్వీనర్ ఎల్మటి దేవేందర్ రెడ్డి,యాత్ర ప్రముఖ్ ప్రభాకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఎంపీపీ జ్యోతి పాండు,పున్న భిక్షపతి, దేశ్యా నాయక్, లీలా రవి నాయక్, అమరేందర్ రెడ్డి,ఆనేగౌని అశోక్ గౌడ్,సాధ మల్లారెడ్డి, నిమ్మ అంజిరెడ్డి, మల్లేష్, ప్రభాకర్, అమరేందర్ సాగర్,సత్యనారాయణ రెడ్డి,సత్తయ్య,నాయకులు పాల్గొన్నారు.

# మాడ్గుల సింగిల్‌విండో మాజీ చైర్మన్‌కు కన్నీటి వీడ్కోలు

- గుండెపోటుకు గురై చికిత్స పొందుతూ సింగిల్‌విండో మాజీ చైర్మన్ బొజ్జ మోహన్‌రెడ్డి మృతి
- మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు
- కాంగ్రెస్ అభ్యున్నతికి దివంగత బొజ్జ మోహన్‌రెడ్డి అందించిన సేవలను కొనియాడిన నేతలు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 13): మాడ్గుల మండలం పెద్ద మాడ్గులకు చెందిన సింగిల్‌విండో మాజీ చైర్మన్ బొజ్జ మోహన్‌రెడ్డి గత 15రోజుల కిందట గుండెపోటుకు గురై హైద్రాబాద్ యశోద ఆసుపత్రి, ఆ తరువాత నీమ్స్‌లో చికిత్స పొందుతూ ఈనెల 12న అర్ధరాత్రి మృతిచెందారు. శనివారం ఆయన పార్థీవదేహం ఓంకార్‌నగర్‌లోని స్వగృహంలో సందర్శన నిమిత్తం ఉంచగా విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, టిపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి, నాగర్‌కర్నూల్ జిల్లాపరిషత్ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, మాజీ మంత్రి జక్కుల చిత్తరంజన్‌దాస్, టిపిసిసి కార్యదర్శి, మాజీ ఎంపిపి సూధిని రాంరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాడ్గుల జడ్‌పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ వ్యవసాయశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, మాడ్గుల ఎంపిటిసి సభ్యులు, ఎంపిటిసిల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త పాండుగౌడ్, మాడ్గుల మాజీ సర్పంచ్, మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కాట్ల యాదయ్యగౌడ్, మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, సుద్ధపల్లి మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మ, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల శేఖర్‌గౌడ్, రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్‌తో పాటు మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, వైస్ చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డిలు బొజ్జ మోహన్‌రెడ్డి పార్థీవదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. సింగిల్‌విండో మాజీ చైర్మన్‌కు నివాళులర్పించినవారిలో అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్, మాడ్గుల మాజీ ఎంపిటిసి ముదెంటి దేవయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు సూధిని శరత్‌రెడ్డి, ఎన్‌ఎస్‌యుఐ మండల అధ్యక్షులు మారెపల్లి శివగౌడ్ తదితరులున్నారు.

# ఓ యువత మేలుకో... నీ భవిష్యత్తును మార్చుకో

**▶▶ మద్యానికి. గంజాయి బానిసలు కావద్దు ▶▶ చదువుకోమని పంపిస్తే..**

### నీ జీవితాన్ని సర్వనాశనం చేసుకోకు : గోడుకండ్ల ప్రవీణ్



యాచారం మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13): స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు దాటిన యువతీ యువకులు మద్యానికి గంజాయికి బానిసలు తన జీవితాన్ని సర్వనాశనం చేసుకుంటున్నారని ప్రభుత్వ భూముల పరిరక్షణ సమితి అధ్యక్షుడు గొ డకండ్ల ప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం అనంతరం ఆయన మాట్లాడుతూ... ఓ యువత నీ అడుగులు ఎక్కడ.. ఆరుగాలం కష్టం చేసి మీ తల్లిదండ్రులు మిమ్మల్ని చదువుకోవడానికి కళాశాలలకు పంపిస్తే మీరు ఏం చేస్తున్నారు. మీ జీవిత గమ్యం ఏమిటి. ఎవరైనా ఆలోచిస్తున్నారా? ఇటు చదువుకోక.. అటు ఏ పని చేయలేక.. సమాజం మీద అవగాహన లేక మీ జీవితాన్ని మీరే నాశనం చేసుకుంటున్నట్లు ఆరోపించారు. మీ తల్లిదండ్రుల కలలను నిజం చేయండి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించండి అని యువతకు ఆయన పిలుపునిచ్చారు.

# సిపిఎం పార్టీ కార్యకర్తల విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయండి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య



యాచారం మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13); భువనగిరి పార్లమెంటు ఎన్నికల సందర్భంగా సిపిఎం అభ్యర్థి ఎండి జాంగిర్ ఈనెల 16న రానున్నట్లు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం అనంతరం ఆయన మాట్లాడుతూ.. యాచారం మండల పరిధిలో గునుగల్ లో ఆంజనేయులు ఫంక్షన్ హాల్ లో సిపిఎం పార్టీ కార్యకర్తల విస్తృా ఎత సమావేశం జరుగుతుంది. ఉదయం 10 గంటలకు పార్టీ కార్యకర్తలు నాయకులు సరైన సమయానికి హాజరు కావాలని కోరారు.

# చేవెళ్ల సభకు తరలి వెళ్లిన బిఆర్ఎస్ కార్యకర్తలు

**మీర్పేట్ బి ఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డితోపాటు పలువురు నాయకులు**



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 13): చలో చేవెళ్ల బహిరంగ సభకి మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలువురు నాయకులు తరలి వెళ్లారు. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లెలగూడ శనివారం సాయంత్రం చేవెళ్లలో మాజీ ముఖ్యమంత్రి భారత రాష్ట్ర సమితి అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు నిర్వహిస్తున్న చేవెళ్ల బహిరంగ సభకు స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జిల్లెలగూడ నుంచి దాదాపు భారీ ఎత్తున బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్ బొక్క రాజేందర్ రెడ్డి, నాయకులు ప్రభాకర్ రెడ్డి, మాధురి రమేష్, ఒంటేరు నరసింహారెడ్డి, సుదర్శన్ రెడ్డి, మహిళలు కార్యకర్తలు అభిమానులు యువకులు ప్రజలు భారీ ఎత్తున బయలుదేరి వెళ్లారు.

# బూత్ కమిటీల ఇన్చార్జిలను మార్చాలి

- టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి
- సీఎంను రేవంత్ రెడ్డిని కలిసిన జంగారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13): చేవెళ్లే పార్లమెంట్ నియోజకవర్గంలో బూత్ కమిటీ ఇన్చార్జిలను మార్చాలని టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని విన్నవించారు. శనివారం సీఎం రేవంత్ ను కందుకూరు మండలంలోని 26 గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని బూత్ కమిటీ ఇన్చార్జిలను ప్రభుత్వ ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి సూచన మేరకు రెండు మండలాలు రెండు కార్పొరేషన్లకు ఆయా పరిధిలోని నాయకులను ఇన్చార్జిలుగా నియమించాలని సూచించడం జరిగిందని తెలిపారు. దానికి విరుద్ధంగా మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి స్థానికంగా ఉన్న పరిస్థితులను అర్థం చేసుకోలేని నాయకులను ఇంచార్జి లుగా నియమించారని వివరించారు. స్థానిక నాయకులని ఇంచార్జి లుగా నియమించాలని కోరారు. దీనికి సీఎం స్పందిస్తూ రంజిత్ రెడ్డిని భారీ మెజారిటీ గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు కృష్ణ నాయక్,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రశాంతి పాండురంగా రెడ్డి,కో ఆపషన్ సభ్యులు సులేమాన్,జగదీశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు ఏనుగు శ్రావణి జంగారెడ్డి, మహేష్, నర్సింహ,మాజీ నర్సింహ, వెంకటేష్ గౌడ్,జగదీష్, శ్రీకాంత్ రెడ్డి, జైపాల్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి,కొత్తపేట సురేష్,అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సరఫరాలో ప్రణాళికతో ముందుకు సాగుతున్నాం

- నీటి సరఫరాలో ఇబ్బందులు వస్తే వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నాం
- గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయా వెల్లడి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సెక్రటరీ మరియు కలెక్టర్

తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13)ః త్రాగునీటి సరఫరాలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళిక బద్దంగా ముందుకు సాగుతూ ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు పంచాయితీ రాజ్,గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానీయా పేర్కొన్నారు. త్రాగునీటి సరఫరా పై శనివారం నాడు తాండూరు పట్టణ సమీపంలోని కాగ్నా నది దగ్గర ఉన్న పంప్ హౌస్ ను జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ,మిషన్ భగీరథ ఉన్నతాధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎండాకాలం కావడంతో తాగే నీటి సరఫరా అంశం అత్యంత కీలకమైనది, దీనిని దృష్టిలో పెట్టుకొని అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రతి రోజు వివిద శాఖల అధికారులతో కలిసి చర్చిస్తూ తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. త్రాగునీటి విషయమై ముఖ్యమంత్రి కూడా తరచుగా రివ్యూ మీటింగ్ లు పెడుతూ ఆదేశాలు ఇస్తున్నారని అందుకు అనుగుణంగానే ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. చేతి పంపులు,బోరు మోటార్లు,పైప్ లైన్‌ల విషయంలో ఏదైనా ఇబ్బందులు తలెత్తితే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటూ నీటి సమస్య ఏర్పడకుండా చూస్తున్నట్లు ఆయన తెలిపారు. అవసరమైన చోట ట్యాంకర్‌ల ద్వారా నీటిని సరఫరా చేయాలని ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని గ్రామాల్లో పశువుల కోసం నీటి తొట్లను ఏర్పాటు చేయాలని పశు సమర్ధక శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు.

తాండూరు కాగ్నా నది నుంచి కొడంగల్,యాలాల మండలంలోని కొన్ని గ్రామాలకు నీటి సరఫరా జరిగే పైప్ లైన్ ల సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇక్కడి నీటిని కొడంగల్ తరలించేందుకు ఏదో జరుగుతుందని ప్రజలు అనుకుంటున్నారని మీడియా ప్రతినిధులు కొందరు ప్రశ్నించగా అలాంటిది ఏమి లేదని,పైప్ లైన్ సామర్థ్యాన్ని పెంచుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వంద కోట్ల నిధులతో 19,605 చేతి పంపులు, 14708 సింగల్ ఫేస్,5 హెచ్పి పంపు సెట్లు, 605 మంచి నీటి బావులు,662 కిలోమీటర్ల ఇంట్ర పైప్ లైన్ మరమ్మతులు స్పెషల్ డ్రైవ్ కింద చేయడం జరిగిందని అన్నారు. ఇందులో వికారాబాద్ జిల్లాకు మూడు కోట్ల యభ్భై నాలుగు లక్షలు మంజూరు కాగా,1044 పంప్ సెట్లు,495 చేతి పంపులను మరుమతు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 23975 గ్రామాలకు 37002 ఓహెచ్ఎస్ఆర్ ల ద్వారా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ మంచినీటిని అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు నీటి సమస్య ఎదురుకోకుండా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పట్టణాలతో పాటు గ్రామాలలో మంచి నీటి సమస్య ఎదురుకాకుండా ట్యాంకర్ ల ద్వారా కూడా నీటిని అందించనున్నట్లు ఆయన వెల్లడించారు. నీటి సమస్య పరిష్కారం కోసం జిల్లా,మండల స్థాయిలల్లో కూడా ప్రత్యేక అధికారులను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంజనీర్ ఇన్ చీఫ్ కృపాకర్ రెడ్డి,చీఫ్ ఇంజనీర్ చిన్న రెడ్డి, ఎస్ఈ అంజనేయులు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బాబు శ్రీనివాస్,చల్మా రెడ్డి,వెంకట్ రమణ, జడ్పీ సీఈఓ సుధీర్,డీపీఓ జయసుధ,డీ ఆర్ డి ఓ శ్రీనివాస్ తోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం పరిగి మండలం రాగాపూర్‌లో ఉన్న 135 ఎం.ఎల్.డి ని సందర్శించి ఏ ఏ గ్రామాలకు త్రాగునీరు చేరుతున్న విషయాన్ని అధికారులకు అడిగి తెలుసుకున్నారు.



పంప్ హౌస్‌ను పరిశీలిస్తున్న ఉన్నతాధికారులు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం

- దోమ మాజీ సర్పంచ్ కె రాజిరెడ్డి



సభకు బయలుదేరిన నాయకులు

దోమ, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 13)ః పార్లమెంట్ ఎన్నికల్లో బీ ఆ రెస్ పార్టీ అభ్యర్థి బలహీన వర్గాల వ్యక్తి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం అని దోమ మాజీ సర్పంచ్ కె రాజిరెడ్డి అన్నారు. శనివారం దోమ గ్రామ పంచాయతీ నుండి చేవెళ్ల ఆశీర్వాద సభకు తరిలివెళ్తూ ఈ సందర్బంగా మాజీ జెడ్పీటీసీ బీ లక్ష్మయ్య మాజీ ఎంపీపీ రాజగోపాల్ చారిలతో కలిసి మాట్లాడారు చేవెళ్ల పార్లమెంట్ కు కెసిఆర్ ఏంతో చాక చక్యంగా బీసీ సామాజిక వర్గం నుండి రాష్ట్ర వ్యాప్తంగా పేరు ప్రక్యాతలు కలిగిన జ్ఞానేశ్వర్ ను ఎంపిక చేయడం తో చేవెళ్ల ఎంపీ గా గెలుపొందే అవకాశాలు ఉంటయ్యాన్నరు బీసీలు రాజ్యాధికారం కొరకు ఎన్నో ఏళ్లుగా పోరాటాలు చేస్తున్నా బీసీ లోనూ ఉన్న మేదావులు విద్యావంతులు యువకులు ఏకమయ్యి జ్ఞానేశ్వర్ నూ గెలిపించునే సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని రాజిరెడ్డి అన్నారు. ఆనంతరం గోళ్ళ శ్రీనివాస్,నరేందర్ రెడ్డి,జకారం నారాయణ,నీలి వెంకటయ్య, కొస్గి రాములు,అనంతయ్య, మైను,పంచాయతీ వార్డ్ సభ్యులతో కలిస చేవెళ్ల సభకు వెళ్ళే వాహనాల ర్యాలీ ప్రారంభం చేశారు.

# యాలాల మాజీ వైస్ ఎంపీపీ రామారావు దేశ్ ముఖ్ కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖులు



దశదినకర్మలో పాల్గొన్న నాయకులు

యాలాల్,మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 13)ః మండల పరిధిలోని జుంటుపల్లి గ్రామంలో యాలాల మాజి వైస్ ఎంపీపీ రామారావు దేశ్ ముఖ్ కుటుంబాన్ని ఏకాదశ దినకర్మలో పాల్గొన ప్రముఖుకులు పరామర్శించారు. నాయకులు, యాలాల మండల ప్రజాపరిషత్ మాజీ ఉపాధ్యక్షులు రామారావు దేశ్ ముఖ్ సేవలు మరువలేని అని యాలాల మాజీ ఎంపీపీ కర్ణం పురుషోత్తంరావు అన్నారు. జుంటుపల్లి ఇటీవల దివంగతులైన రామారావు దేశ్ ముఖ్ సంస్మరణ ఘనంగా నిర్వహించారు. రామారావు దేశ్ ముఖ్ యాలాల మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షుడిగా నీతి నిజాయితీతో ప్రజలకు ఎంతో సేవ చేశారని సందర్భంగా కొనియాడారు ఆయన లేని లోటు మనకందరికీ బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉద్దెర మల్లప్ప,డాక్టర్ రవీందర్ రావు,మాజీ సర్పంచ్ రాఘవేంద్రరావు,గోవిందరాజులు యాదవ్,మాజీ ఎంపిటిసి వల్ల వెంకటయ్య ,కొడంగల్ బీజేపీ సీనియర్ నాయకుడు మోహన్ రావు,కొడంగల్ యాదవ సంఘం అధ్యక్షులు మన్నె బస్వరాజు యాదవ్,కృష్ణ యాదవ్,ఆనందరావు యాదవ్, ప్రభాకర్ యాదవ్, సీనియర్ న్యాయవాది పార్థసారథి రావు,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్,రాలపేట అశోక్, దిడ్డి వెంకటేష్ పటేల్,బల్ల యాదగిరి పటేల్,యుఎస్ఏ నుంచి వచ్చిన సుశాంత్ యాదవ్, శారద, నారాయణరావు, విజయ్ కుమార్ పటేల్, మాజీ సర్పంచ్ డాక్టర్ దిడ్డి వెంకటయ్య, దిడ్డి అనసూయ, ర్యాలపేట రాములు తదితరులు పాల్గొన్నారు.

# నేడు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు



కుల్కచర్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్13): అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు హరిహర సుతుడు అయ్యప్ప స్వామి జన్మదినం వేడుకలను మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి కొండపై ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు అయ్యప్ప సేవ సమితి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ..... అయ్యప్ప స్వామి దేవాలయం దగ్గర ఆదివారం రోజున విషు పూజ సందర్భంగా అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఉదయం 10గంటలకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం 11గంటలకు అయ్యప్పస్వామి సన్నిధిలో భక్తులందరికీ అన్నదానం చేస్తున్నట్లు వారు తెలిపారు. శ్రీ అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలకు అయ్యప్ప సేవా సమితి గురు స్వాములు,అయ్యప్ప స్వాములు అందరూ సకాలంలో విచ్చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని అయ్యప్ప సేవా సమితి సభ్యులు కోరారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన శరత్ కుమార్ రెడ్డి



దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 13)ః దోమ మండలపరిధిలోని అయినాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన మేకల బసమ్మ కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం రాత్రి మరణించారు. ఈ విషయం తెలుసుకొని తాను అందుబాటులో లేని కారణంగా తన అనుచరులతో ఆర్థిక సాయం అందించి, వారి కుటుంబాకి ప్రగాఢ సానుభూతిని తెలిపిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శరత్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో మేకల యాదయ్య, గోవర్ధన్, మేకల నర్సింలు, నారాయణ, శ్రీశైలం, బాబయ్య, సాయిలు, వెంకట్, రాములు, బుసని ఆంజనేయులు, సైదుపల్లి వెంకటయ్య, సైదుపల్లి యాదగిరి, భీమయ్య, మేకల ఆంజనేయులు, రమేష్, బాలరాజ్, నాగయ్య, మైభయ్యా, శివకుమార్, సైదిపల్లి నర్సింలు, మారేడిపల్లి ఆంజనేయులు, బి బాలయ్య, మల్లయ్య కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

దోమ, మేజర్‌న్యూస్ (ఎప్రిల్ 13)ః దోమ మండల పరిధిలోని అయినాపూర్ గ్రామానికి చెందిన మేకల బసమ్మ కొద్ది రోజుల నుండి అనారోగ్యానికి గురై శుక్రవారం రాత్రి మరణించారు. వికారాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆశీస్సులతో గ్రామ మాజీ సర్పంచ్ ఈడిగి యాదమ్మ జ్ఞాపకార్థం తన కుమారుడైన భాస్కర్ గౌడ్ రూ. 5,000 వేలు అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేకల శ్రీనివాస్, నల్ల రాజు, గుడ్ల రాములు, బోయిని రఘు, నల్ల సాయిలు, మేకల సాయిలు, ఎర్ర రాములు, మేకల లక్ష్మయ్య, నర్సప్పోల్ల అంజిలయ్య, గుడ్ల నారాయణ, మేకల అడివయ్యా, సైదుపల్లి అంజిలయ్య, మేకల నరసిములు, మేకల మైభయ్యా, మేకల బిచ్చన్న, మేకల అంజిలయ్య, మేకల దశరథ్, మేకల నరసింహులు, నల్ల రాజు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఇంటికి వచ్చాను : పాండాల అనురాధ

## సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన దమ్మాయి గూడ కౌన్సిలర్ పాండాల అనురాధ దంపతులు



కీసర, మేజర్ న్యూస్:దమ్మాయి గూడ మాజీ సర్పంచ్, ప్రస్తుత కౌన్సిలర్ పాండాల అనురాధ యాదగిరి గౌడ్ సొంత గూటికీ చేరారు. కాంగ్రెస్ పార్టీలో రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టిన పాండాల దంపతులు కొన్ని అనివార్య కారణాలవల్ల గులాబీ గూటికి చేరిన తిరిగి రేవంత్ రెడ్డి ఫైర్ బ్రాండ్ ముఖ్యమంత్రి కావడంతో సొంత గూటికి చేరుకున్నారు. ఐదేళ్లపాటు గులాబీ జెండా కింద పనిచేసిన బానిస లాగే ఉన్నామని నేడు సొంత గూటికీ రావడంతో బానిస సంఖ్యలు తెగయని గర్వం తెలియజేశారు. శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఇంటి వద్ద ఏర్పాటు చేసిన చేరికాల్లో భాగంగా వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రజల చేత నా... అనుకునే నాయకుడిగా ఎదిగిన పాండాల అనురాధ యాదగిరి గౌడ్ దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపుకు తమ వంతు పూర్తిస్థాయిలో కృషి చేస్తామని తెలియజేశారు. కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ అనుబంధాన్ని ముఖ్యమంత్రి రేవంత్ అన్న నాయకత్వంలో అందరితో పొందుతానని నేను అందరి వాడినని సంతృప్తి వ్యక్తం చేశారు. సీఎం ఇంటి వద్ద జరిగిన చేరికలు కార్యక్రమంలో కార్యక్రమంలో టి పి సి సి ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేశ్ యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి పలువురు పాల్గొన్నారు

# కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు

## అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (ఎప్రిల్ 13): రాబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో కాంగ్రెస్ పార్టీదె ఘనవిజయమని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం మండల పరిధిలోని బికేఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ... కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలని పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను పార్టీ ఎప్పుడు మర్చిపోదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధిక నిధులు అభివృద్ధి కోసంమంజూరు చేసింది అన్నారు. కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి కష్టపడి పార్టీ కోసం పనిచేస్తేనే మేము ఈ స్థాయిలో నిలబడి ఉన్నామన్నరు. మీకు ఎల్లవేళలో పనిచేయడానికి మీ వెంట ఉంటామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ ప్రజలు అందరూ కాంగ్రెస్ పార్టీని నమ్ముతున్నారు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తూచా తప్పకుండా చేస్తుందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, జిల్లానాయకులు నరోత్తం రెడ్డి, నాయకులు మహిపాల్ రెడ్డి, మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్, నాయకులు సుభాష్ గౌడ్, సురేందర్, మహేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్, మహేందర్ చారి, చంద్రన్న, గిరి సింగ్, నరసింహులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నాయకులు

# సీఎం సలహాదారుడు వేం. నరేందర్ రెడ్డికి స్వాగతం పలికిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

● కాంగ్రెస్ పార్టీ భూత్ స్థాయి సమావేశంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు

తాండూరు మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13): తాండూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ భూత్ స్థాయి సమావేశానికి శనివారం నాడు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారుడు,మరియు చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ వేం.నరేందర్ రెడ్డికి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పులతొట్టి ఇచ్చి శాలువతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. తాండూరు పట్టణ సమీపంలోని కందనెల్లి గ్రామం దగ్గరగలా జీపీఆర్ గార్డెన్ లో తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీఎం సలహాదారుదు నరేందర్ రెడ్డి తోపాటు కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి రంజిత్ రెడ్డి రాష్ట్ర వైశ్య పెడరేషన్ ఛైర్మెన్ కల్వ సుజాత తోపాటు పలువురు ప్రముఖులు హాజరైనారు. జీపీఆర్ గార్డెన్ లోకి వేం. నరేందర్ రెడ్డి రావడం తో మనోహర్ రెడ్డి వెళ్లి స్వాగతం చెప్పి స్టేజ్ పైన పులమొక్క అందజేసిన ఘనంగా సన్మానించారు. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ భూత్ స్థాయి సమావేశానికి తాండూరు టౌన్ తోపాటు తాండూరు,బషీరాబాద్, యాలాల, పెద్దేముల్,కోట్ పల్లి మండలాల నుంచి కాంగ్రెస్ పార్టీ నేతలు,కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కార్యకర్తలతో ఫంక్షన్ హాల్ కిటకిటలాడిపోయింది.



సీఎం సలహాదారునికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే.

సమావేశానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావడంతో సీఎం సలహాదారుడు నరేందర్ రెడ్డి తోపాటు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికల గురించి పార్టీ శ్రేణులను ఉతేజ పరచి ఎన్నికల్లో తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు.

# సీఎంని మర్యాదపూర్వకంగా కలసిన

## గోధుమకుంట ఎంపీటీసీ దంమతులు

కీసర, మేజర్ న్యూస్:ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డిని గోధుమకుంట ఎంపీటీసీ మంచాల కిరణ్ జ్యోతి ప్రవీణ్ కుమార్ దంపతులు మర్యాద పూర్వకం గా కలిశారు. శనివారం ముఖ్యమంత్రి నివాసంలో కలసిన ఎంపీటీసీ దంపతుల ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆత్మీయతతో ఏం ప్రవీణ్ ఎలా ఉన్నావ్ అని పలకరించారు. కీసర మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టం చేయండి వర్గాలకు అవకాశం ఇవ్వకుండా అందరిని కలుపుకొని పోవాలని సూచించారు. పార్లమెంట్ ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపుకు కృషిచేయాలని సూచించారు. పార్టీ బలోపేతం కోసం కృషిచేసిన వారికి సముచిత స్థానం ఉంటుందని చెప్పారు. అనంతరం అక్కడే ఉన్న రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్కలను కలిశారు



# నూతనంగా విగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో మేయర్ పారిజాత



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 13): నాదరగుల్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మేయర్ చిగురింత పారిజాత నర్సింహా రెడ్డి దంపతులు హాజరయ్యారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో హనుమన్ విగ్రహాన్ని పునర్నిర్మాణ ప్రతిష్ట కార్యక్రమానికి కార్పొరేషన్ మేయర్ దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... యావత్ నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలు ఆయురారోగ్యాలతో ఎల్లవేళలా శ్రీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు విచ్చేసిన అతిథులను శాలువతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, కోఆప్షన్ సభ్యులు మర్రి జగన్మోహన్ రెడ్డి, సహకార బ్యాంకు ఛైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, పేతురుల ఆనంద్ రెడ్డి, సుభాన్ యాదవ్, బంగారి అశోక్, గడ్డం చిన్న శేఖర్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాద సభకు తరలిన మామిడిపల్లి బిఆర్ఎస్ శ్రేణులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్13):లోక్ సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బిఆర్ఎస్ పార్టీ చేవెళ్లలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభకు మామిడిపల్లి బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్ కార్పొరేటర్ సుక్క శివకుమార్ ఆధ్వర్యంలో మామిడిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు,పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ. కేసిఆర్ ప్రభుత్వంతోనే అనేక అభివృద్ధి పనులు జరిగాయన్నారు. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్,బిజెపి ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పి,బిఆర్ఎస్ కు పట్టం కట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలిసి ఏఎమ్‌సి మాజీ డైరెక్టర్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 13): భారత రాష్ట్రసమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావును శనివారం బిఆర్ఎస్ భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ డైరెక్టర్ సురమల్ల సుభాష్ తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో యువత చురుకుగా పనిచేసి ప్రజాసమస్యలపై పాలక ప్రభుత్వ తీరును ఎప్పటికప్పుడు ఎండగట్టాలని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ స్థానంలో ఉన్నత విద్యావంతుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గెలుపు కొరకు సైనికుల్లా పనిచేయాలని సూచించినట్లు సుభాష్ తెలిపారు. కేటీఆర్‌ను కలిసినవారిలో తనతో పాటు బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు సుమన్‌నాయక్, బంకట్‌లాల్, శ్రీకాంత్ తదితరులు ఉన్నట్లు సుభాష్

# సీఎం సార్ పార్టీ కోసం చేసిన మా కష్టం చూడండి

- జీవితాంతం నాయకుల పల్లకి మోతేనా
- డబ్బు ఉన్నోళ్లకే రాజకీయాలా...?
- అందరూ గోడమీద పిల్లిలేనా? :
- పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించండి : సద్ది నిషిత రెడ్డి

మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13) :ఏ రాజకీయ పార్టీకైనా కార్యకర్తే వెన్నుముక. పార్టీ అధికారం లోకి రావాలన్నా, పదికాలాల పాటు అధికారాన్ని చెలాయించాలన్నా కార్యకర్తలదే ప్రధాన పాత్ర. కానీ పార్టీ మనుగడకు కారణమవుతున్న కార్యకర్త ఓడిపోతున్నాడు. కష్టం కార్యకర్తలది, భోగం నాయకులది అన్నట్టు తయారైంది పరిస్థితి. ఎలాంటి ప్రయోజనం ఆశించకుండా, కుటుంబానికి దూరమయ్యి విలువైన సమయాన్ని వృధా చేసుకుంటూ, జెండా పట్టుకుని ఇంటింటికీ తిరుగుతూ, బ్యానర్లు, ఫ్లెకీలు కడుతూ, నలుగురిని కూడకట్టుకుని నాయకులకు భుజానికి ఎత్తుకుని జై కొడితే... కార్యకర్తలకు మిగిలుతున్నది ఏమిటి ? వారికి దక్కుతున్న గౌరవం ఏమిటి ? పార్టీలన్నీ కూరలో కరివేపాకులా వాడుకుని వదిలేస్తున్నారు. అసలు కార్యకర్త అనే వారు జెండా పట్టుకోకుంటే పార్టీలకు ఉనికి ఎక్కడిది ? పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ, పార్టీనే నమ్ముకుని, పార్టీ కోసం సర్వస్వం త్యాగం చేసిన ఎందరో కార్యకర్తలకు పార్టీలో గుర్తింపు లేక, ఎప్పటికీ కార్యకర్తగానే మిగిలిపోతున్నారు.

**పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించండి : సద్ది నిషిత రెడ్డి**



పార్టీ కోసం పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన పార్టీ కార్యకర్తలను, నాయకులను గుర్తించి పార్టీ జెండా మోసి ఇంటింటికి ప్రచారం చేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరిని గుర్తించి తగిన ప్రాధాన్యం లేదా పదవి అప్పజెప్పాలని మాజీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు, ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు సద్ది నిషిత రెడ్డి అభిప్రాయం చేశారు. 13 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం తన సొంత నిధులను సైతం కేటాయించి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన తనకు ఇప్పటికీ సరైన న్యాయం జరగలేదని కనీసం రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందించి కాంగ్రెస్ పార్టీలో సరైన అవకాశం కల్పించండి.

**శాశ్వతంగా నాయకుల పల్లకి మోతేనా :**

పార్టీ కార్యకర్తగా ఒక నాయకుడికి సపోర్ట్ చేస్తున్నారు అనుకోండి ఓకే నోప్రాబ్లమ్. ఒక సారి ఓకే, రెండోసారి పర్లేదు, మూడోసారి, నాలుగోసారి, ఆ తర్వాత ఆయన కొడుకు, కూతురు పోటీ. పార్టీ ఏదైనా రెండోసారి ఎన్ని రోజులు ఆయన్ని, ఆయన కుటుంబాన్ని నెత్తిన పెట్టుంకుంటారు. నీ నాయకుడిని నీవు మోయడం వల్ల నీకు ఒరిగిందేమిటి ? నాయకులు అందరూ కార్యకర్తల భుజాలనే మెట్లుగా మార్చుకుని పదవులు అనుభవిస్తున్నారు. మరి కార్యకర్తల సంగతి ఏంటి ? సీట్లు, పదవులు అన్నీ నాయకులే తీసుకుంటే మరి కార్యకర్తలు నాయకులుగా ఎదిగేదెప్పుడు ? తరాలు మారినా కార్యకర్తలు కార్యకర్తలుగానే ఉండిపోవాలా ? నాయకుల పల్లకీలు మోస్తూనే ఉండాలా ? ఇంకెప్పుడు ఇస్తారు కార్యకర్తలకు అవకాశాలు ? కార్యకర్తల స్థాయి నుండి కనీసం 5% మంది కూడా నాయకులుగా ఎదగలేకపోతు న్నారు. ఇంకెంతకాలం ఈ దౌర్భాగ్యం. కార్యకర్తలారా... ఆలోచించండి. డబ్బు, సమయం వృధా చేసుకోకండి. ఉద్యోగాల వైపు, వ్యాపారాల వైపు వెళితే మీ కుటుంబాలకు కనీస గౌరవ మర్యాదలు దక్కుతాయి.



బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన కౌన్సిలర్లు

**డబ్బు ఉన్నోళ్లకే రాజకీయాలు ! :**

అవునన్నా కాదన్నా రాజకీయాలు డబ్బు చుట్టూనే తిరుగుతున్నాయి. డబ్బు ఉన్నోళ్ళకే పరిమితమయ్యాయని అంటే అతిశయోక్తి కాదు. డబ్బు లేని సామాన్య కార్యకర్తలు పార్టీనే నమ్ముకుని మోహమాటం, పరువు కోసం పాకులాడుతూ ఒక్క పార్టీనే అంటి పెట్టుకుని ఉండిపోతే, డబ్బున్న ద్వితీయ శ్రేణి నాయకులు అధికారం ఎక్కడుంటే అక్కడికి చేరి తమ ప్రాబల్యంతో సామాన్య కార్యకర్తలను ఆవేదనకు గురి చేస్తున్నారు. రాజకీయ పార్టీలు మారినంత ఈజీగా కార్యకర్తలు జెండాలు మార్చలేకపోతున్నారు. అధికార పక్షం అయినా, ప్రతిపక్ష పార్టీలో ఉన్నా డబ్బులేని సామాన్య కార్యకర్తకు అసలు విలువ లేదు. గుర్తింపు లేదు. అనుభవంలోకి వస్తే తప్ప, యువ కార్యకర్తలకు విషయం బోధపడటం లేదు. అనుభవం అయ్యేలోపు సమయం అంతా వృధా. అలాంటప్పుడు ఓ కార్యకర్త నీకేందుకు ఈ అనవసరపు ఆరాటం, కేవలం వృధా ప్రయాసే. పార్టీ కోసం నిరంతరం కష్టపడి ఎలాంటి గుర్తింపు లేక పార్టీలకు దూరంగా ఉంటున్న కార్యకర్తలు ఎందరో పార్టీల కోసం పోరాడినందుకు వేధింపులు, అక్రమ కేసులు, అరెస్టులు. కనీసం ఇప్పటికైనా గ్రామ స్థాయిలోనూ నిజాయితీపరులైన పార్టీ కార్యకర్తలను గుర్తించి వారికి పదవులు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా వ్యాపారస్తులను, కాంట్రాక్టర్లలను ఎంత దూరం పెడితే పార్టీలు అంత బాగుంటాయి అనటంలో సందేహం లేదు.

**అందరూ గోడమీద పిల్లిలేనా? :**

మోన్నటి వరకు అధికార బీఆర్ఎస్ పార్టీలో అధికారం, పదవులు అనుభవించిన నాయకులు ఆ పార్టీ ఓడిపోయిందని అధికార పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీలోకి నిసిగ్గుగా గోడ దూకేస్తున్నారు. దీని కోసం ఈ పార్టీ, ఆ పార్టీ అనే భేధం లేదు. అన్ని పార్టీల్లో ఇదే వరుస. కార్యకర్తలారా ! ఓటరు మహాశయులారా ఒక్కసారి ఆలోచన చేయండి.

ఆ పార్టీలో సీటు లేని వాళ్ళు ఈ పార్టీలోకి, ఈ పార్టీలో టికెట్టు ఇవ్వకపోతే ఇంకో పార్టీలోకి అసలు ఏ పార్టీలో టికెట్టు వస్తే ఆ పార్టీలోకి నిస్సిగ్గుగా జంపింగ్ చేస్తున్నారు. టికెట్టు మీద గెలిస్తే.... గెలిచిన పార్టీలోకి దూకేయటం... అభివృద్ధి కోసం అంటూ మొసలికన్నీరు కార్చటం కామన్ పాయింట్ గా మారిపోయింది. ఇక్కడ ఒక్క విషయం గమనించండి. వీళ్ళందరూ మనకు తెలిసిన, సుపరిచితమైన నాయకులే. ఒక్కరూ కూడా కొత్త నాయకులు ఉండరు. ఎన్నికల్లో నీతి, నిజాయితీ ఉన్న పాత వాళ్ళను కచ్చితంగా గెలిపించాల్సిందే. ఇక పోతే గెలిచి సొంత ప్రయోజనాల కోసం పాకులాడే నాయకులను సాగనంపి కొత్త చరిత్రకు నాంది పలకాల్సిన సమయం, అవసరం ఓటర్లకు వచ్చింది. ఈ సారి పార్టీలతో సంబంధం లేకుండా ఎన్నికల్లో నీతి, నిజాయితీ ఉన్న పాత వాళ్ళను కచ్చితంగా గెలిపించాల్సిందే. ఇక పోతే పార్టీలతో సంబంధం లేకుండా నిజాయితీ ఉన్న నాయకులను ఎన్నుకోవలసిన అవసరం మనపైన ఎంతైనా ఉంది.

# మోదీ హ్యాట్రిక్ పక్కా : జగన్ గౌడ్

- దేశ అభివృద్ధికి కట్టుబడిన పార్టీ బీజేపీ
- కాంగ్రెస్తో దేశానికి ఒరిగిందేమీ లేదు
- పదేళ్లలో బీఆర్ఎస్ అంతా అవినీతి పాలనే
- అభివృద్ధికి పటం కట్టాలంటే ఈటెల రాజేందర్ కు ఓటేయండి : ఎల్లంపేట్ గౌరారం జగన్ గౌడ్



మేడ్చల్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13) : ప్రధానిగా మోదీ హ్యాట్రిక్ పక్కా అని, కాంగ్రెస్ తో దేశానికి ఒరిగిందేమీ లేదని మల్కాజ్ గిరి పార్లమెంట్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపు ఖాయమని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఉపాధ్యక్షుడు, ఎల్లంపేట్ గౌరారం జగన్ గౌడ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తే ఇప్పుడు ఎమి జరిగిందో ప్రజలు తెలుసుకోవాలని కోరారు.

దేశంలో మళ్లీ నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి అవుతున్నారని బీజేపీ కేంద్రంలో మూడో సారి అధికారంలోకి వస్తుందన్నారు. దేశంలో ప్రజలకు సుస్థిరమైన పాలన అందించేది కేవలం బీజేపీ మాత్రమేనని అది నరేంద్ర మోడీతోనే సాధ్యమవుతుందన్నారు. గడిచిన పది సంవత్సరాల కాలంలో ఈ దేశాన్ని ప్రధాని మోడీ అన్ని రంగాలల్లో అభ్భివృద్ధి చేశారని చెప్పారు. అంతే కాకుండ ఈ దేశ ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాలు అమలు చేస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనేక స్కీంలు అమలు చేసిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తో ఈ దేశానికి ఒరిగేది ఏమి లేదన్నారు. ఇక ప్రాం తీయ పార్టీల పరిస్థితి ఏమి బాగాలేదన్నారు. మన తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పని అయిపో యిందని పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఆ పార్టీ కనుమరుగవుతుందన్నారు. మల్కాజ్ గిరి పార్లమెం ట్ ప్రజలు ఈ ఎన్నికల్లో బాగా ఆలోచించి ఓట్లు వేయాలని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లు వేస్తే అవి చెత్త కుప్పలో వేసినట్టేనని తెలిపారు. ప్రజలు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మాయ మాటలు నమ్మి మోసపోవద్ద న్నారు. ప్రజలు బీజేపీ కమలం పువ్వు కు ఓట్లు వేసి మల్కాజ్ గిరి ఎంపీగా ఈటల రాజేందర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎల్లంపేట్ గౌరరం జగన్ గౌడ్ కోరారు.



# సికింద్రాబాద్‌లో ప్రారంభమైన హునార్ మహోత్సవ్ ఎగ్జిబిషన్

హైదరాబాద్, మేజర్ న్యూస్ : ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న హునార్ మహోత్సవ్ ఎక్స్‌పో గాంధీ స్మృతి దర్శన్ సమితి న్యూఢిల్లీ సహకారంతో హైదరాబాద్‌లో గ్రాండ్‌గా ప్రారంభమైంది. భారతదేశపు హస్తకళలు, వంటకాలు మరియు సంస్కృతి యొక్క మహోన్నత వారసత్వం ను ప్రతిబింబించే శక్తివంతమైన ప్రదర్శనను ఇది అందిస్తుంది. మార్చి 28 నుండి ఏప్రిల్ 8 వరకు, సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్‌లో 12 రోజుల పాటు జరిగే ప్రదర్శనను సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సీఈఓ, డి. మధుకర్ నాయక్, ప్రారంభించారు. 25 కంటే ఎక్కువ రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల నుండి 350 మంది కళాకారులు , చేతివృత్తుల వారిని కలిగి ఉన్న హునార్ మహోత్సవ్ ఎక్స్‌పో వివిధ రకాల చేతితో తయారు చేసిన వస్తువులను అందిస్తుంది. అప్లిక్ వర్క్ నుండి జనపనార–చెరకు హస్త కళల వరకు, ఇత్తడి ఉత్పత్తుల నుండి చెక్క బొమ్మలు మరియు మరెన్నో వీటిలో ఉంటాయి. భారతదేశంలోని నైపుణ్యం కలిగిన కళాకారుల యొక్క హస్తకళ మరియు విశిష్ట సాంస్కృతిక సంప్రదాయాలను అన్వేషించే అవకాశం సందర్శకులకు ఉంటుంది. ఈ సందర్భంగా గాంధీ స్మృతి దర్శన్ సమితి వైస్ చైర్మన్, మరియు స్వయంప్రతిపత్త సంస్థ, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, ప్రభుత్వం. భారతదేశం, న్యూఢిల్లీ, విజయ్ గోయెల్, మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్ కేవలం ప్రదర్శన మాత్రమే కాదు; వైవిధ్యం, స్థిరత్వం మరియు భారతీయ చేతిపనులు , సంస్కృతి యొక్క వేడుక. మీరు సంప్రదాయ కళల అభిమాని అయినా, ఆహార ప్రియులైనా లేదా సంగీత ప్రేమికులైనా, ప్రతి ఒక్కరూ కనుగొని, మెచ్చుకోవడానికి ఇక్కడ ఏదో ఒకటి ఉంటుంది. ఈ ప్రదర్శన సందర్శకులకు ఎలాంటి ప్రవేశ రుసుము లేదు... అని అన్నారు. ప్రతి ఒక్కరూ భారతదేశ హస్తకళా నైపుణ్య వీక్షణ మరియు రుచుల ఆస్వాదనను ఎలాంటి ఖర్చు లేకుండా చేయగలరు. మీరు కళాప్రేమికులైనా , ఆహార ప్రియులైనా లేదా భారతదేశ సాంస్కృతిక వారసత్వాన్ని అన్వేషించాలనే ఆసక్తి ఉన్నవారైనా, ఎక్స్‌పో ప్రతి ఒక్కరికీ ఆనందం అందిస్తుంది. మార్చి 28 నుండి ఏప్రిల్ 8, 2024 వరకు, సికింద్రాబాద్‌లోని జింఖానా గ్రౌండ్‌లో మాతో చేరండి మరియు హునార్ మహోత్సవ్ ఎక్స్‌పోలో భారతదేశ అందాలు, రుచులు మరియు సంప్రదాయాలను ఆస్వాదించండి.

# సమాజసేవే ఐక్యతా ఫౌండేషన్ సంకల్పం

**ఆలయాల అభివృద్ధికి, పేదలకు విద్య, ఉద్యోగ, ఉపాధికల్పనకు తనవంతు సంపూర్ణ సహకారం : ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నేత సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి**





మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 13): ఉన్నంతలో పరులకు సహాయపడాని మూడు దశాబ్ధాల కిందట ఐక్యతా ఫౌండేషన్‌ను స్థాపించి పుట్టి పెరిగిన సొంతగడ్డ కల్వకుర్తి నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి, పేదలకు విద్య, ఉద్యోగ, ఉపాధికల్పనకు తనవంతు సంపూర్ణ సహకారం అందిస్తున్నట్లు ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నేత సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. సమాజసేవే సంకల్పంగా ఐక్యతా ఫౌండేషన్ ముందుకు సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.మాడ్గుల మండలం ఫకీరతాండ గ్రామపంచాయతి పరిధిలోని బాలుతాండలో హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపణోత్సవంలో పాల్గొనడంతో పాటు జయరాంతాండ గ్రామపంచాయతిలో ఐక్యతా ఫౌండేషన్ ద్వారా ఏర్పాటుచేసిన నీటిశుద్ధి కేంద్రాన్ని శనివారం సుంకిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా బాలుతాండ హనుమాన్ ఆలయంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం తాండవాసులు సుంకిరెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని, ఆంజనేయస్వామి అనుగ్రహంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం జయరాంతాండకు చేరుకొని గతంలో తాండవాసుల కోరిక మేరకు క్యతా ఫౌండేషన్ నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా తాండ అభివృద్ధికి ఎలాంటి సహాయ సహకారాలకైన క్యతా ఫౌండేషన్ ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా తమ త్రాగునీటి సమస్యను తీర్చిన ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డికి తాండవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జయరాంతాండ తాజా మాజీ సర్పంచ్ వడ్త్యావత్ రూపదేవిలాల్, నాయకులు ధావు, చంద్రు, లక్ష్మణ్, అమర్‌నాయక్, అమర్ సింగ్, రాందాస్, లాలు, దేవిలాల్, చందర్‌లాల్, రఘురాం, రాజు, బాలుతాండావాసులు ఆలయ పూజారి రామావత్ వాల్యనాయక్, రాంజీ, రవి, సంతోష్, రాజు, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యక్తి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్13):వ్యక్తి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం. మహేశ్వరం మండలం తుక్కుగూడ గ్రామం సలీం ఆస్పటల్ దగ్గర నివాసముండే కొమ్మగళ్ళ రాణికి, నరసింహులుతో 8సంవత్సరాల క్రితం వివాహం జరిగింది.ప్రస్తుతం అతని వయస్సు 35 సంవత్సరాలు. వారికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.ఆమె భర్త పాన్ షాప్ నడపడం వల్ల నష్టపోయాడని, ఈ విషయంలో వారి మధ్య మూడు నెలల నుంచి గొడవలు జరుగుతున్నాయి.ఈ నెల 11న సుమారు 11:30 గంటలకు కొమ్మగళ్ళ రాణి భర్త ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంతవరకు ఇంటికి తిరిగి రాలేదు.అతని గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువులలో వెతికిన ఫలించలేదు.కాబట్టి తగు చర్యలు తీసుకోవాలని కొమ్మగళ్ళ రాణి పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఉరి వేసుకొని వ్యక్తి మృతి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్13):ఉరి వేసుకుని వ్యక్తి మృతి చెందిన ఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం,జల్ పల్లి గ్రామం, శ్రీరామ కాలనీకి చెందిన దాబ్రే విజయలక్ష్మి వివాహం డాబ్రే సందీప్(30)తో మూడు సంవత్సరాల క్రితం పెద్దల సమక్షంలో జరిగింది. వివాహ అనంతరం వారి దాంపత్య జీవితం కొన్ని రోజులు ప్రశాంతంగా సాగింది. తర్వాత మద్యం మత్తులో సందీప్ తన భార్యను కొట్టేవాడు.మూడు నెలలు క్రితం వారికి ఓ కుమారుడు జన్మించాడు.అప్పటినుండి అతని భార్య విజయలక్ష్మి ఉప్పల్ లోని తన తల్లిదండ్రుల ఇంటిలో ఉంటుంది. ఆమె భర్త ప్రతిరోజు ఆమెకు ఫోన్ చేసి ఆమె గురించి మరియు అతని కొడుకు గురించి అడిగేవాడు. ఈనెల 13న ఉదయం 10గంటలకు ఆమె మామ బండప్ప దాబ్రే ఆమెకు ఫోన్ చేసి తన భర్త సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలియజేశారు.దీంతో దాబ్రే విజయలక్ష్మి ఘటనా స్థలానికి చేరుకొని చూడగా ఆమె భర్త ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని తగు చర్యలు తీసుకోవాలని పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఎస్సై భాస్కర్ దర్యాప్తు చేపట్టారు.

# నేడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి ఘన వేడుకలు

- **ఇండియన్ కరెన్సీ నోట్లపైన అంబేద్కర్ ఫోటోను ముద్రించాలి**
- **యావత్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పునాదులు బలిష్టంగా ఉండడానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్**
- **బడంగ్‌పేట్ భారత రాష్ట్ర సమితి పార్టీ ఉపాధ్యక్షులు తిమ్మన గిరీష్**



బాలాపూర్ మేజర్ న్యూస్( ఏప్రిల్ 13): భారతదేశమంతా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తలచుకునే మనసారా నివాళులు అర్పించుకొని మురిసిపోయే రోజు భారత జాతికి దిక్సూచిగా నిలిచి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పునాదులు ఇంత బలిష్టంగా ఉండడానికి డాక్టర్ అంబేద్కర్ అని తిమ్మన గిరీష్ అన్నారు. యావత్ భారతదేశ కోట్లాదిమంది పండుగ జరుపుకునే రోజు ఏప్రిల్ 14 ఆయనను 133వ జయంతి సందర్భంగా ఘనమైన నివాళులు అర్పిస్తూ బహుజనుల జాతకాలలో మార్చిన మహా రచయిత మేధావి పాలనా దక్షుడు ఆర్థిక నిపుణులు రాజకీయ కోవిదులు అంబేద్కర్ అంతర్జాతీయ స్థాయిలో భారత కీర్తి పతాకను రెపరెపలాడించిన అంబేద్కర్ ను ఐక్యరాజ్యసమితి సైతం గుర్తుంచుకొని నివాళులర్పించుకుంటున్న నేపథ్యంలో భారతీయులందరికీ ఇది గర్వకారణం అని చీకట్లో మగ్గుతున్న అణగారిన వర్గాల జీవితాలలో వెలుగుల వేకువ తీసుకువచ్చిన వేగుచుక్క అంబేద్కర్ అని భారత రాష్ట్ర సమితి బడంగ్పేట్ మున్సిపల్ ఉపాధ్యక్షులు తిమ్మన గిరీష్ కొనియాడారు. భారతదేశంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పడిన విధానం ఒకసారి మనం చూసినట్లయితే 1926 రాయల్ కమిషనర్ ఇండియా కరెన్సీ అండ్ ఫైనాన్స్ కమిషన్ ఏర్పడిందని, దీనినే మనము కమిషన్ గా కూడా పిలుస్తామని ఇలా పిలుచుకుంటామాంటే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పడడానికి కావలసినటువంటి పరిస్థితి కూడ చూస్తుందని అదే సమయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపాయి సమస్య దాని యొక్క మూలం దాని యొక్క పరిష్కారము అని ఆర్బిఐ ఎలా ఉండాలి.. దాని పనితీరు ఎలా ఉండాలి.. దేశానికి సంబంధించిన ప్రజలకు అనుగుణంగా ఎలా ఉండాలని స్పష్టంగా బుక్కులో పొందుపరచడం జరిగిందని తెలిపారు. అయితే నీ ప్రాబ్లం ఆఫ్ ద రూపీ ఇట్స్ అర్ రీజన్ ఎటు సొల్యూషన్ అనేది అంబేద్కర్ రాసిన 20,057 పేజీల పుస్తకం ఇది 1923 మార్చ్ లో లండన్ స్కూల్లో ఎకనామిక్స్ పిహెచ్డి కోసం అంబేద్కర్ సమర్పించిన పరిశోధన గ్రంథం ఆధారంగానే సూచనల ఆధారంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1935 ఏప్రిల్ ఒకటిన ఏర్పాటు అయిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇవాళ ఇలా ఉంది అంటే మొత్తం భారతదేశం యొక్క ఆర్థిక వ్యవస్థను శాసిస్తుంది. ఒక బ్యాంకింగ్ వ్యవస్థ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అలాంటి బ్యాంకింగ్ వ్యవస్థ యొక్క పునాదులు ఇలాగే ఉండాలని చెప్పినా ఒక అద్భుతమైన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆర్థిక శాస్త్రవేత్తగాను సామాజిక శాస్త్రవేత్తగా మన యావత్తు ద్వారక రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పునాదులు ఇంత బలిష్టంగా ఉండడానికి అంబేద్కర్ రాసిన పుస్తకమే ఆధారంగా అతను రాసిన రచనలు ఆధారంగా ఇంత బలంగా ఉన్నాయని యావత్ భారత దేశ ప్రజలందరూ గుర్తించాలి అన్నారు. ఆర్బిఐ ఏర్పడినప్పటి నుండి నేటి వరకు ఇండియన్ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో పెట్టకుండా ఆర్.బి.ఐ అంబేద్కర్ కు అడుగడుగునా అవమానిస్తూనే ఉందని అంబేద్కర్ కు తీరని ద్రోహం చేస్తున్నారని అన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నేటి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కూడా కనీసం ఇండియన్ కరెన్సీ మీద ఆయన ఫోటోలు ముద్రించడం లేదంటే ఆయనకు తగిన గౌరవం ఇవ్వకపోవడమే అవుతుందని నేటికీ కూడా అంబేద్కర్ మీద ఎంత వివక్షత కొనసాగుతుందో ప్రతి ఒక్కరు ఒక్కసారి ఆలోచించాలని బడంగ్పేట్ బి ఆర్ఎస్ ఉపాధ్యక్షులు తిమ్మన గిరీష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ఇండియన్ కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో ముద్రించి గౌరవించాలని తెలిపారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కేవలం రాజ్యాంగాన్ని నిర్మించిన వ్యక్తి మాత్రమే అంటారు. కానీ అంబేద్కర్ అనబడే వ్యక్తి ఒక గొప్ప ఆధునిక నవభారతాన్ని నిర్మించిన గొప్ప మేధావి అని అంబేద్కర్ ఆయన చదివినన్ని డిగ్రీలు మరెవరు చదివి ఉండరని ఆర్థిక రాజకీయ సామాజిక న్యాయ శాస్త్రాలలో ఆయన గడించిన విజ్ఞానం అపారమని కొనియాడారు. ఆయన భారతదేశపు గొప్ప ఆర్థికవేత్త దళితులు గిరిజనులు, మహిళలు కార్మికుల హక్కుల కోసం అవిశ్రాంత కృషి చేసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సమాజంలోని అన్ని వర్గాలకు సర్వసత్తాక సార్వభౌమ అధికారం ఉండాలంటూ రాజ్యాంగాన్ని రూపొందించారని, స్త్రీ, విద్యా సమానత్వం ఆకాంక్షించిన వాళ్ళు అగ్రగన్యుడు అని అంబేద్కర్ మహిళల అభ్యున్నతి కోసం కేంద్ర మంత్రి పదవిని వదులుకున్నారని 133వ జయంతి సందర్భంగా తెలిపారు.రాజ్యాంగ రచన హిందూ కోడి బిల్లును పక్కగా పార్లమెంటుకు సమర్పించారని ఈ బిల్లులో స్త్రీ భర్తకు బానిస కాదు ఆమె కూడా భర్తకు అన్ని హక్కులన్నీ ఉంటాయి ఆడపిల్లలకు మగపిల్లలతో సమానంగా ఆస్తి హక్కు ఉంటుంది అంబేద్కర్ తెలిపారు అన్నారు. లు సైతం పిల్లలను దత్తత తీసుకోవచ్చు, వారసత్వ ఆస్తిలో దత్తపుత్రులతో సమానంగా దత్తత తీసుకున్న తల్లికి కూడా హక్కు ఉంటుంది. లు కులాంతర వర్ణాంతర వివాహాలు చేసుకోవద్దని బహు భార్య విడాకుల ద్వారా భార్యాభర్తల వివాహాన్ని రద్దు చేసుకోవచ్చు అని కుటుంబ సభ్యులందరికీ వారసత్వ ఆస్తిలో సమభాగాలు దక్కుతాయి అంటూ ప్రత్యేకమైన క్లాసులను రూపొందించారు. అని వివాహంలో నిర్ణయాధికారాన్ని సమర్థిస్తూ లకు ఆర్థిక స్వాతంత్రాన్ని ఆకాంక్షిస్తూ అంబేద్కర్ రూపొందించిన ఈ బిల్లు సాంప్రదాయ వాదులకు ఆగ్రహం కలిగించిందని, దీన్ని ఆమోదించవద్దంటూ దేశవ్యాప్తంగా ఆందోళనలు చేశారని ఈ సందర్భంగా తిమ్మిన గిరీష్ తెలిపారు. అదేవిధంగా పార్లమెంట్లను అడ్డు తగిలారని మార్పులు కోరారని చెప్పే వాయిదా పడుతూ వచ్చిందని, మెజార్టీ సభ్యులు ముందు పట్టుదలతో అంబేద్కర్ విసిగిపోయేతర కృషి వృధా అయిపోతున్నందుకు తీవ్రంగా బాధపడ్డారని అన్నారు. ఈ దేశ మహిళలకు న్యాయశాఖ మంత్రి పదవి వదులుకున్నా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెప్టెంబర్ 1951 కేంద్ర న్యాయ శాఖామంత్రి పదవికి రాజీనామా చేశారని, భారతరత్న మహనీయుల 133వ జయంతి సందర్భంగా యావత్ భారతదేశ ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తూ బడంగ్పేట్ బి ఆర్ఎస్ ఉపాధ్యక్షులు తెలిపారు.

సూర్య

ఆదివారం
14 ఏప్రిల్ 2024

# ముదిరాజ్‌ల సంక్షేమానికి కృషి : షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13) :ముదిరాజ్‌ల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన ముదిరాజ్ సంఘం నాయకులతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పార్టీ మెనిఫెస్టోలో ముదిరాజ్‌ల సంక్షేమం విషయమై పొందు పరిచిన అంశాలకు కట్టుబడి ఉన్నామన్నారు. ముదిరాజ్‌లు అందరు ఐక్యమత్యంగా ఉండి కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచందర్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో అంచ రాములు, తుమ్మల గోపాల్, అందె మోహన్, మంగ మధు, శ్రీధర్‌వర్మ, బుడ్డ నర్సింహా, రావుల పెంటయ్య, అనసూయమ్మ, బైరమోని మహేష్, గడ్డమీది రమేష్, మంగ అశోక్, సతీష్, మల్లేష్, సూరమోని యాదయ్య, పాల్గొన్నారు.

# ఈ ప్రాంత అభివృద్ధి కోసం రాజకీయాల్లోకి వచ్చాను..

**- అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించండి - నియోజకవర్గ అభివృద్ధి కోసం 4. కోట్ల రూపాయల మంజూరు**

**- ఆమనగలు ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడతా - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి - కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లు రవి**





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13) దేశ అభివృఎద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కల్వకుర్తి నియోజకవర్గం లోని ఆమనగల్లు మండల కేంద్రంలో రోడ్ షో, కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృఎద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయంలో అభివృఎద్ధి కుంటుపడిందని, రాష్ట్ర అభివృఎద్ధి కోసం ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని వారు వివరించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 6గ్యారెంటీలను అమలు చేస్తుందని వారు పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, మన ప్రాంతం మరింత అభివృఎద్ధి కోసం పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని వారు పిలువునిచ్చారు. ఈ ప్రాంత అభివృఎద్ధి కోసం రాజకీయాలకు వచ్చానని. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయి మూడు నెలలు పూర్తయ్యాయని అంతలోనే ప్రతిపక్ష పార్టీలు పార్టీని విమర్శించడం సిగ్గుచేటని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృఎద్ధి కోసం 4. కోట్లు ప్రభుత్వం ద్వారామంజూరు చేయించానని. ఎన్నికల కోడ్ అనంతరం మరో రూ. 6 కోట్లు మంజూరు చేయించి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృఎద్ధి పరుస్తానని ఎమ్మెల్యే నారాయణరెడ్డి చెప్పారు. ఆమనగల్ ప్రాంత అభివృఎద్ధికి పాటుపడతానని పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఆస్పత్రి నూతన భావన నిర్మాణానికి కృఎషి చేస్తానని అదేవిధంగా పట్టణ కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణానికి ప్రభుత్వంతో చర్చించి ఏర్పాటుకు కృఎషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్, టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్, నరసింహ, బిచ్చ నాయక్, జగన్ . గుర్రం కేశవులు ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం.మా నయ్య .రాములు. శ్రీనివాసు రెడ్డి. రవీందర్ నాయక్. శ్రీశైలం. అలీం. మధుసూదన్ రెడ్డి. రాఘవేందర్. వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు. నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ గెలుపు బహుజనుల విజయం కావాలి

**ఆమనగల్లులో యువతకు చేతి బ్యాండ్‌ల పంపిణీలో ఆర్ఎస్‌పి సపోర్టర్స్ వ్యవస్థాపకులు : గోవిందు శ్రీధర్**



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 13): ఉన్నతస్థాయి పోలీసు ఉద్యోగాన్ని వదులుకొని పేద, మధ్యతరగతివర్గాల విద్యార్థుల్లో జ్ఞానజ్యోతిని నింపిన డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుండి బిఆర్ఎస్ మద్దతు ఎంపి అభ్యర్థిగా బరిలో ఉన్నట్లు తెలంగాణ బ్లాక్ వాయిస్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆర్ఎస్‌పి సపోర్టర్స్ వ్యవస్థాపకులు గోవిందు శ్రీధర్ కోరారు. నాగర్‌కర్నూల్ ఎంపిగా ఇప్పటివరకు ఎవరెవరికో అవకాశమిచ్చినప్పటికి ఏ పార్టీ నాయకుడు కూడ సరైన అభివృద్ధి చేయలేదని, చైతన్యవంతమైన సమాజ నిర్మాణమే ధ్యేయంగా దశాబ్దాలుగా పనిచేస్తున్న డాక్టర్ ఆర్.ఎస్.పితోనే నాగర్‌కర్నూల్ లోక్‌సభ స్థానంలోని అన్ని నియోజకవర్గాలు అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కొన్నారు. ఆర్.ఎస్.పి సపోర్టర్స్ వ్యవస్థాపకులు గోవిందు శ్రీధర్ ఆధ్వర్యంలో శనివారం ఆమనగల్లు మండల కేంద్రంలోని రాజీవ్ చౌక్ వద్ద యువతకు చేతి బ్యాండ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బహుజన సంఘాల నాయకులు, యువతకు చేతిబ్యాండ్లను ఆయన పంపిణీ చేసి మాట్లాడుతూ పార్టీలు, కులమతాలకు అతీతంగా విద్యావంతులు, యువకులు, ఓటు హక్కు కలిగిన విద్యార్థులంతా కారు గుర్తుకు ఓటువేసి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్‌కుమార్‌ను నాగర్‌కర్నూల్ ఎంపిగా గెలిపించాలని కోరారు. ఆర్.ఎస్.పి గెలుపు బహుజనులందరి గెలుపు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌పి సపోర్టర్స్ రమేష్, వరుణ్, అశోక్, బద్రి, స్వేరోస్ నెట్‌వర్క్ సభ్యుడు రాంబాబు, ప్రవీణ్, మహేష్, వివిధ పార్టీల నాయకులు విఠాయిపల్లి రమేష్, జంతుక అల్లాజీ, బి. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సభ విజయవంతం కావడంతో ధన్యవాదాలు మాజీ మంత్రి

**-చేవెళ్ల నుంచి శ్రీకారం చుట్టిన సభకు ఆశేష జనసమీకరణ**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 13) : చేవెళ్ల ప్రజాఆశీర్వాద సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరున మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని చేవెళ్ల నుండి శ్రీకారం చుట్టిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభకు అంచనాలకు మించి ప్రజలు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేశారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు, పార్టీ శ్రేణులకు సబితాఇంద్రారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజాఆశీర్వాద సభ విజయవంతానికి కృషి చేసిన ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాష్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు పైలెట్ రోహిత్‌రెడ్డి, కొప్పుల మహేశ్వర్‌రెడ్డి, మెతుకు ఆనంద్, ఆయా నియోజకవర్గాల ఇంచార్జీలు, ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులకు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు, నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 13) : మండల పరిదిలోని మాధాయపల్లి గ్రామానికి చెందిన కడ్తాల్ బాల్ నాగమ్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతు ఇటివల మృతి చెందింది. స్థాని నాయకులు ద్వార బాల్ నాగమ్మ మృతి విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ బాదిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బాదిత కుటుంబానికి తన వంతు సహకారంగా 3వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పరంజ్యోతి, రామస్వామి, శంకరయ్య, మైసయ్య, యాదయ్య, పర్శరాములు, రమేష్ , వినోద్ కుమార్, శ్రీశైలం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ యాత్రను జయప్రదం చేద్దాం



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13) : షాద్‌నగర్ పట్టణంలో ఆదివారం నిర్వహించే భారత రాజ్యాంగ పరిరక్షణ యాత్రను జయప్రదం చేద్దామని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఏప్రిల్ 14 భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని రైల్వే స్టేషన్ నుంచి వేలాదిగా తరలివచ్చే ర్యాలీలో శ్రామికలోకం వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నడిరోడ్డుపై కారులో మంటలు - పూర్తిగా ఖాళీ దగ్ధం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్13):నడిరోడ్డుపై కారులో మంటలు చెలరేగి పూర్తిగా ఖాళీ దగ్ధమైన ఘటన పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. మామిడిపల్లి ఎయిర్ పోర్ట్ రోడ్డులో సాయంత్రం ఓ స్పోర్ట్స్ కారును కొంతమంది వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పంటించి పరారయ్యారు. కారుకు మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న పహాడీ షరీఫ్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కారుకు సంబంధించిన వివరాలు సేకరిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఫిట్స్ రావడంతో ఓ వ్యక్తి మృతి

శంకర్పల్లి మేజర్ న్యూస్( ఏప్రిల్ 13)...... ఫిట్స్ రావడంతో ఓ వ్యక్తి మృఎతి చెందిన సంఘటన శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంకర్పల్లి మున్సిపాలిటీలో గల లక్కీ వైన్స్ పర్మిట్ రూంలో అస్సాం రాష్ట్రానికి చెందిన దినముని బోరా (36) గత కొంతకాలంగా వైన్స్లో పనిచేస్తున్నాడు. శుక్రవారం రాత్ర ఎప్పటిలాగే వైన్స్ మూసివేసి అందులోనే పడుకునే వాడని తెలిపారు. శనివారం ఉదయం వైన్స్ మేనేజర్ లవ్లోపల్లి గ్రామానికి చెందిన కుమార్ వైన్స్ తెరిచే సమయానికి అక్కడ మృఎతుడు హిట్స్ వచ్చి చనిపోయాడని, వెంటనే కుమార్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి పోలీసులు వెళ్లారు. కుమార్ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.

# కల్వకుర్తి ప్రాంతం సస్యశ్యామలం కావాలంటే డాక్టర్ మల్లు రవిని గెలిపించాలి

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 13) : కల్వకుర్తి శాసన సభకు తనను ఎలాఆయితే గెలిపించారో అదేవిధంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజక వర్గ ఎంపి అభ్యార్థి డాక్టర్ డాక్టర్ మల్లురవిని గెలిపించినట్లైతె కల్వకుర్తి ప్రాంతాన్ని వచ్చె ఆగస్టునెల వరకు సస్యశ్యామలం చేస్తామని కల్వకుర్తి శాసన సభ్యుల కసిరెడ్డి నాఆయణరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆద్వర్యంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డార్టర్ మల్లురవి రోడ్ షో మండల పరిదిలోని మెంకటాపూర్ గేటు నుండి పడకల్ గ్రామ మీదుగా తలకొండపల్లి వరకు నిర్వహించారు. రోడ్డు షో కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు బారిగా తరలి వచ్చారు. మండల కేంద్రంలోని వివేకానంద విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి ప్రాంతం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలన్న, ఈ ప్రాంతంలో ఎత్తిపోతల పథకం పనులు పూర్తి ఆయ్యి సాగునీటితో కళకళలాడాలన్న నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లురవిని అత్యదిక మెజార్టితో గెలిపించాలన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం పేర్లతో నిరుపేదలను మోసం చేస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హయాంలో కల్వకుర్తి నియోజక వర్గానికి 3వేల 5వందల ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయి అని తెలిపారు. అనంతరం మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచసినప్పుడే రైతుల కష్టాలు తీర్చడానికి మెట్ట మెదటి సారిగా కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని గవర్నర్ ప్రంగాలో పెట్టి ఆనాటి ముఖ్యమంత్రి మర్రి జనార్ధన్‌రెడ్డితో శంకుస్థాపన చేయించడం జరిగిందని తెలియజేవారు. అదేవిధంగా కల్వకుర్తిలో 11కె సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయించి ప్రతి గ్రామంలో విధ్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేసి రైతుల పక్షాన పని చేశామన్నారు. కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి డాక్టర్ మల్లురవిని అత్యదిక మిజార్టితో గెలిపిస్తే ప్రాంత అభివృద్ధికి డిల్లీ నుండి అదిక నాధులు తీసుకరావడానికి ఆస్కారముదన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ ప్రజలు ఆశీర్వదించి తనను గెలిపించినట్లైతే ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తా అని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ముఖ్య అధికార ప్రతి నిధి, నాగర్‌కర్నూల్ జిల్లా వైస్ చైర్మెన్ ఠాగూరి బాలాజీ సింగ్, మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, మండల కాంగ్రెస్ అద్యాక్షులు డోకూరి ప్రభాకర్‌రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యాక్షులు భగవాన్‌రెడ్డి, అంజయ్యగుప్త, మాజీ మండల అధ్యాక్షులు గజ్జుల మహేష్, సేవాదళ కార్యదర్శి కాన్గుల దశరథం, రవీదర్‌యాదవ్, కాసు శ్రీనివాస్‌రెడ్డి, యాట నర్సింహ్మా, శ్రీనివాస్‌గౌడ్, కేశవరెడ్డి, ఎఐస్ ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపి లక్ష్మిదేవి రఘురాములు, సతీష్‌మాదిగ, డేవిడ్, కాకి కృష్ణ, రాములు, జ్యోగు రమేష్, మాజీ సర్పంచ్ శ్రీశైలం, రేణురెడ్డి, అజీమ్, అంబాజీ, శ్రీనివాస్‌మూర్తి, అశోక్‌గుప్త, హరిమోహన్‌రెడ్డి, పవన్‌వాల్మికి, డిగ్రి కృష్ణ, కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గోన్నారు.

# వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం

## - షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13): వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని 27వ వార్డులు మంగ మధు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రం, చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వివిధ పనులకోసం పట్టణానికి ప్రజలు వస్తుంటారని, వారు వేసవి తాపానికి తాళలేక తీవ్ర ఇబ్బందులు పడుతారన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముఖ్యకూడళ్లల్లో చలివేంద్రాలు, అంబలి కేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. దాతలు మరింత మంది ముందుకొచ్చి ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొంకళ్ల చెన్నయ్య, బస్వంఅప్ప, అంచ రాములు, మురళీమోహన్, మంగ అశోక్, శుక్లవర్ధన్‌రెడ్డి, నల్లమోని శ్రీధర్, బుడ్డ నర్సింహా, మంకాల శ్రీశైలం, నీరటి వాసు, బూర్గుల గంగాధర్, జగదీష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ప్రజా ఆశీర్వాద సభకు తరలిన జల్ పల్లి నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్13):మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేవెళ్లలో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభకు జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు.మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు చేవెళ్లలో జరిగే ప్రజా ఆశీర్వాద సభకు శనివారం జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల జనార్ధన్,యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ యంజల అర్జున్ ఆధ్వర్యంలో జల్ పల్లి గ్రామం, శ్రీ రామ కాలనీ,సబితా ఇంద్రారెడ్డి కాలనీ నుంచి భారీ ఎత్తున ప్రజలు,పార్టీ నాయకులు,కార్యకర్తలు తరలి వెళ్లారు.ప్రజా ఆశీర్వాద సభకు వెళ్లిన వారిలో సూర్రెడ్డి సత్తిరెడ్డి, పోలమోని నాగేష్ ముదిరాజ్, గుండు నర్సింగ్, ఇద్రిస్,సిద్దు నాయక్,సైద్ పటేల్ తదితరులు ఉన్నారు.

# ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత : చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

## -ముగిసిన శ్రీసచ్చిదానంద సాయన్నార్యుల స్వర్ణోత్సవం





చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఏప్రిల్ 13) : ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండలంలోని గొల్లగూడ గ్రామంలో శ్రీసచ్చిదానంద సాయన్నార్యుల 50వ స్వర్ణోత్సవం, సాందీప గురుమందిర వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు గురు మందిర వ్యవస్థాపకులు దయానంద నాగుల వెంకటేశం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఘనంగా జరిగాయి. చివరిరోజు శనివారం ప్రత్యేక పూజలతో స్వర్ణోత్సవ పూజలు ముగిశాయి. ఈపూజా కార్యక్రమాల్లో తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు సన్మార్గంలో నడవాలన్నారు. గురుమందిరం ద్వారా ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రతి గ్రామానికి విస్తరించాలన్నారు. ప్రతిరోజు భగవంతుని స్మరించుకుంటే మనస్సు ప్రశాంతంగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం చిన్నారులు పాటలతో అలరించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ దయానంద్‌స్వామి (వరంగల్), మఠం రవీంద్ర (బెంగళూర్), పైడిపల్లి జంగమయ్య (ఒరిస్సా), కోడం లక్ష్మినారాయణ (ముంబై), జయలక్ష్మి (పుత్తూర్), ప్రముఖ సాహితివేత్త భాస్కరాయోగి, సర్పంచులు, నాయకులు, గ్రామస్థులు, భక్తులు తదితరులు ఉన్నారు.

# భక్తి శ్రద్ధలతో శ్రీ లక్ష్మీ సుదర్శన యాగం



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (ఏప్రిల్ 13): ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని భీమారం గ్రామంలో శ్రీ లక్ష్మి సుదర్శన యాగాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రీన్ ఈసీఓ గార్డెన్స్‌లో శ్రీ దివ్య ధన్మయి డెవలపర్స్ డీవీ రాధాకృష్ణ నిర్మల ఆధ్వర్యంలో నిర్వహించిన లక్ష్మి సుదర్శనయాగంలో పద్మ విభూషణ్ డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి స్నేహితుడు డీఎస్ఎస్ఎఫ్ చైర్మన్ బసవరాజు శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుడిపల్లి శ్రీనివాస్‌తోపాటు పలువురు ప్రముఖులు, జర్నలిస్టులు పాల్గొన్నారు. ఉదయం 8గంటలకు గణపతిపూజ, 9గంటలకు మండపారాధన, దేవత ఆహ్వానం, 10గంటలకు అగ్ని ప్రతిష్ఠాపన త్యాగము, మధ్యాహ్నం 1గంటకు ఆశీర్వచనం, స్వామివారి తీర్థప్రసాదాల వితరణ వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ వెస్ట్ జోన్ బిల్డర్ అసోసియేషన్ అధ్యక్షులు మిరియాల రాఘవరావు, రామకృష్ణ, రాఘవేందర్‌యాదవ్, కె.రమేష్, శివకుమార్, శ్రీనివాస్, కుమార్, భక్తులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : చేవెళ్ల ఏసీపీ కిషన్



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 13) :అగ్నిప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చేవెళ్ల ఏసీపీ కిషన్ తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా ఈనెల 14నుంచి 20వరకు జరగనున్న అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రికలను శనివారం తహసీల్దార్ కృష్ణ, ఎస్ఎఫ్‌వో బిక్షపతితో కలిసి విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... 1944 ఏప్రిల్14న బాంబే కోర్టులో విక్టోరియా పేరిట పడవలో జరిగిన అగ్నిప్రమాదంలో 66మంది అగ్నిమాపక సిబ్బంది మృతి చెందారని అప్పటి నుంచి ప్రతియేటా ఏప్రిల్ 14నుంచి అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా స్పందించాలో ప్రజలను జాగృతం చేయాలని ఫైర్ సిబ్బందికి సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే స్పందించి ఆస్తి నష్టం,ప్రాణనష్టం జరగకుండా చూడాలని తెలిపారు. అగ్నిప్రమాదాల పట్ల ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుపాలన్నారు. వేసవికాలం ఉన్నందున అగ్నిప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రజలు అగ్నిప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ గెలుపుతోనే అన్నివర్గాల ప్రజలకు మేలు

## కడ్తాల్‌లో కాంగ్రెస్ రోడ్ షో కార్యక్రమంలో పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి





కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 13): గడిచిన పదేండ్ల కాలంగా కేంద్రంతో పాటు తెలంగాణలో బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాల ఉదాసీనత మూలంగా పేద, మధ్యతరగతివర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైనట్లు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ఆరోపించారు. ప్రస్తుతం ప్రజలందరి ఆధరాభిమానాలతో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టగా రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ తో పాటు అత్యధిక స్థానాలను కాంగ్రెఃస్ కైవసం చేసుకొని కేంద్రంలో అధికారంలోకి రావడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కడ్తాల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవికి మద్ధతుగా రోడ్ షో కార్యక్రమాన్ని నిర్వహించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయాణరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి డాక్టర్ మల్లు రవితో పాటు మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, టిపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్, టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, డిసిసి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, వివిధ గ్రామాల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలుచేసే సంక్షేమ అభివృద్ధి పథకాల హామిలను డాక్టర్ మల్లు రవితో పాటు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు ప్రజలకు వివరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటువేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పాలకూర్ల అద్దాల రాములు, కడ్తాల్ పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంచందర్‌నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జవహర్ నాయక్, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు హీరాసింగ్ నాయక్, కాంగ్రెస్ నాయకులు చందోజీ, క్యామచంద్రశేఖర్, క్యామ రాజేష్,, మోత్యానాయక్, హనుమాన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 15న మన్నెగూడలో జరిగే సమన్వయ కమిటీ సమావేశంను విజయవంతం చేయండి

## ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (మార్చి 13): పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలువు ఖాయమని, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం నియోజకవర్గంలోని తుర్కయంజాల్ మున్సిపాలిటీ, తొర్రురులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సమావేశం నిర్వహించారు. సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ యువకుడు, ఉత్సహవంతుడు అయిన కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. బీ.ఆర్.ఎస్, బీజేపీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కే అవకాశం లేదన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి గెలువు కోసం ప్రతి ఒక్క కార్యకర్త, సైనికుడిలా పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. నియోజకవర్గ,మండల, మున్సిపాలిటీ, బూతు స్థాయిలో ప్రతి ఒక్కరు కృాఎతనిశ్చయంతో పనిచేయాలని రంగారెడ్డి సూచించారు. బూతు ఇంచార్జుల లిస్టును అందిచాలన్నారు. ఈ నెల 15వ తేదీన తుర్కయంజాల్, మన్నెగూడలోని బి.ఎం.ఆర్ సార్థ కన్వెన్షన్ హల్ లో జరిగే కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి జిల్లా ఇంచార్జ మంత్రి శ్రీధర్ బాబు, కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి సహా ముఖ్య నాయకులు హాజరు అవుతున్నట్టు ఆయన తెలిపారు. ఈ సభకు కార్యకర్తలు భారీగా తరలిరావాలని ఎమ్మెల్యే కోరారు. ప్రతి బూతు నుంచి 50మందికి మించి కార్యకర్తలు తరలి వచ్చేలా నాయకులు చొరవ తీసుకోవాని సూచించారు. ఎంపి ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తల పనితీరును బట్టి అవకాశాలు ఇస్తామన్నారు. జూన్ లో పంచాయతీ, స్థానిక ఎన్నికలు రానున్నాయని, కష్టపడే నాయకులకు తప్పనిసరిగా గుర్తింపు, అవకాశాలు కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్, కుంట గోపాల్ రెడ్డి, కొంతం వెంకట్ రెడ్డి (జానీ), కాకుమాను సునీల్, వుల్లగుర్రం విజయానంద్ రెడ్డి, నారని శేఖర్ గౌడ్, తాటిచెట్టు అశోక్ గౌడ్, గుండా ధనరాజ్, మర్రి మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నడిరోడ్డుపై కోట్లు విలువ చేసే కారు దగ్ధం

## కారుకు నిప్పంటించి పరారైన వ్యక్తులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఏప్రిల్13): నడిరోడ్డుపై ఓ స్పోర్ట్స్ కారు కాలీ బూడి దయ్యింది. ఈ ఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. నార్సింగి ప్రాంతానికి చెందిన నిరజ్ కు ఓ స్పోర్ట్స్ కార్ ఉంది. ఆరామ్ ఘర్ ప్రాంతానికి చెందిన అహ్మద్ అనే వ్యక్తి ఆ కారును కొనుగోలు చేస్తానన్నాడు. నిరజ్ కారును తీసుకొని అతని డ్రైవర్ మామిడిపల్లిలోని వివేకానంద చౌరస్తాకు రాగా, అహ్మద్ కార్ డ్రైవర్ తో మీ యజమాని నాకు డబ్బులు ఇవ్వాలని వాగ్వదానికి దిగాడు. వీరు మాట్లాడుతుండగానే అక్కడికి వచ్చిన అహ్మద్ అనుచరులు స్పోర్ట్స్ కార్ పై పెట్రోల్ పోసి నిప్పంటిచి పరారయ్యారు. స్థానికులతో సమాచారం అందుకున్న పహాడీ షరీఫ్ పోలీసులు. మహేశ్వరం జోన్ ఏ సిపి లక్ష్మీ కాంత్ రెడ్డి, పహాడి షరీఫ్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొనికాలి బూడిద అయినా కారును పరిశీలించి, అక్కడున్న వారిని విచారించగా పొంతన లేని సమాధానం ఇవ్వడంతో కారు యజమానిని పిలిపించి విచారించారు. యజమాని నీరజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నేడు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం రక్షణకై రాష్ట్రస్థాయి సదస్సు

## అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆప్ నేతల నిర్వహణ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ప్రధాని మోదీ ప్రభుత్వ విభజన, విధ్వంసకర చర్యలతో ప్రమాదంలో పడ్డ భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం రక్షణకై రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబెద్కర్ 134 వ జయంతి సందర్భంగా ఏప్రిల్ 14 న ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్ర స్థాయి సదస్సు బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో నిర్వహిస్తున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతో కష్టపడి నిర్మించిన ప్రజాస్వామిక సంస్థలను రాజకీయ అస్త్రాలుగా బీజేపీ వాడుకుంటుందని, రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు పన్నితూ, ప్రతిపక్ష పార్టీలు, స్వతంత్ర మీడియా సంస్థలు, వ్యక్తిగత జర్నలిస్టులు, పౌర సమాజ సమూహాల వాక్ స్వాతంత్ర్యాన్ని మోడీ మరియు బిజెపి వేగవంతమైన అణచివేతకు పాల్పడుతూ దేశంలో ప్రజాస్వామ్యం లేకుండా చేస్తుందని అయన పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వ నియంతృాఎత్వ పాలనను వ్యతరేకిస్తు, రాజ్యాంగం మరియు ప్రజాస్వామ్య రక్షణకై ఈ సదస్సు నిర్వహిస్తున్నామని, మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమయ్యే ఈ సదస్సులో తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఆర్థిక సంస్థ చైర్మన్ ఉబైదుల్లా కొత్వాల్, టిజెఎస్ అధ్యక్షులు ప్రో ఏం. కోదండరాం, ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు డి. పాపా రావు తదితరులు వక్తలుగా పాల్గొంటారని, భారత రాజ్యాంగ ప్రేమికులు, ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు అధిక సంఖ్యలో హాజరై ఈ సదస్సును జయప్రదం చేయాలనీ డాక్టర్ దిడ్డి సుధాకర్ విజ్ఞప్తి చేసారు.

# బీఆర్ఎస్ జవహర్‌నగర్ కార్పోరేషన్ మహిళాధ్యక్షురాలిగా గున్న సంధ్యా



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః బీఆర్ఎస్ జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మహిళా అధ్యక్షురాలిగా అంబేద్కర్‌నగర్‌కు చెందిన గున్న సంధ్యా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సమక్షంలో ప్రకటించారు. ఈమేరకు అధ్యక్షులు భాషవోని కొండల్‌ముదిరాజ్ చేతుల మీదుగా నియామకపత్రాన్ని గున్న సంధ్యా అందుకున్నారు. పార్టీ మహిళలు, కార్యకర్తలు అమెకు శాలువ కప్పిసన్మానించారు. తనపై నమ్మకం ఉంచి మహిళా అధ్యక్షురాలిగా నియమించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి జహంగీర్, నియోజకవర్గ ఇంచార్జి మహేందర్‌రెడ్డి, అధ్యక్షులు కొండల్‌ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మహేష్‌గుప్త తదితరులకు గున్న సంధ్యా కృతజ్ఞతలు తెలిపారు.

# బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుగా భోజిరెడ్డి



జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్; భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా సంఘసేవకులు, ఇటీవల బీజేపీ లో చేరిన కడిగారి భోజిరెడ్డి ని నియమిస్తూ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు డా.ఎన్.గౌతమ్ రావు ఆదేశాలు జరిజేశారు. దీనికి సంబంధించి అపాయింట్మెంట్ లెటర్ శనివారం అందజేశారు. భోజిరెడ్డి ఖైరతాబాద్ ఎంఎల్ఏ దానం నాగేందర్ బాల్య మిత్రుడు గా అందరికి సుపరిచితులే, జుబ్లీహిల్స్ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గా వ్యవహరించి ఖైరతాబాద్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ బలోపేతం అవ్వడానికి కృాఎషి చేశారు. వివాద రహితుడిగా, ఆధ్యాత్మిక వేత్తగా, సంఘ సేవకులుగా పేరుగాంచిన భోజిరెడ్డి రెండు రోజుల క్రితం వారి అనుచరులు తో ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు చింతల రామచంద్ర రెడ్డి సమక్షం లో బిజెపిలో చేరారు. తనకు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా అవకాశం కలిపించడానికి కృాఎషి చేసిన చింతల రామచంద్ర రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు డా.ఎన్.గౌతమ్ రావు కి, ఇతర బీజేపీ శ్రేణులకు, జుబ్లీహిల్స్ బిజెపి నాయకులకు భోజిరెడ్డి కృాఎతజ్ఞతలు తెలిపారు.



కాప్రా, మేజర్ న్యూస్ : కాప్రా డివిజన్ చంద్రపూరి కాలనీ ఎక్స్ టెన్షన్ లో సీసీ కెమేరాల ఓపెనింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి పాల్గొని కాలనీ వాసులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లడుతూ దుకాణాలు, కార్యాలయాల వద్దే కాకుండా ఇంటి వద్ద, కాలనీ లలో కూడా సీసీ కెమెరాలను అమర్చుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ -కొత్త రామారావు,బిఆర్ఎస్ నాయకులు బైరీ నవీన్ గౌడ్, కాలనీ ప్రెసెడెంట్ సంతోష్,జనరల్ సెక్రటరి శ్రీను పాల్గోన్నారు



కాప్రా, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ మల్కాజ్గిరి నియోజకవర్గం అభ్యర్థి ఈటల రాజేందర్ ని గెలిపించాలని కోరుతూ చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ లోని వివిధ కాలనీలో బస్తీలలో పార్టీ నాయకులు ఇంటికి ప్రచారం నిర్వహించారు. .ఈ సందర్భంగా కేంద్రంలో మరొకసారి నరేంద్ర మోడీ ప్రభుత్వమే వస్తుందని కేంద్రంలో మోడీ ఉంటేనే ఉంటేనే దేశం సుభిక్షంగా అభివృాఎద్ధి పథంలో సాగుతుందని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు డి. నాదం, రైల్వే బోర్డు సభ్యులు .లక్ష్మణ్ గౌడ, తాళ్ల ఆనంద్ గౌడ్ రేగొండ వెంకటేశ్వర్లు సహదే గౌడ్ గణేష్ గౌడ్ బ్రహ్మచారి రతన్ వురం వెంకటేశ్వర్లు వి రాంబాబు దయానంద్ రమేష్ చౌదరి మహిళా నాయకురాలు నాగమణి చంద్రకళ జ్యోతి రెడ్డి కళావతి దాత్రి స్వప్న తదితరులు పాల్గొన్నారు.